

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

ఆదివారం 7 డిసెంబర్ 2025

పేజీలు 14




4 లో

రాజ్యాంగ సృష్టికర్త బి.ఆర్.అంబేద్కర్

## స్ఫూర్తిని కొనసాగించాలి

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



## నవభారత నిర్మాత అంబేద్కర్

కలెక్టర్ వెంకటేశ్వర్లు


ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

4లో..

పల్లెల్లో పెరుగుతున్న విషజ్వరాలు

వ్యాధులను దాస్తున్న అధికారులు

మొక్కుబడిగా నియంత్రణ చర్యలు



ఉమ్మడి జిల్లాల ప్రజలపై

# దోమల దండయాత్ర

రోగుల సొమ్మును కొల్లగొడుతున్న ప్రైవేటు ఆసుపత్రులు

ఉన్నత అధికారులు ఆసుపత్రులపై తగిన చర్యలు తీసుకోవడం లేదు

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** ఓ చిన్న ప్రాణి చెట్టంత మనిషిని నిలువునా కూల్చేస్తోంది. నెలల తరబడి మంచాన పడేసి ప్రాణాలు తీసే ప్రయత్నం చేస్తోంది. దానిని ఎదుర్కొనేందుకు ప్రజలు పోరాటం చేస్తున్నా ఫలితం దక్కడం లేదు. దోమల నియంత్రణపై సంబంధిత అధికారులూ చేతులెత్తేశారు. ఒక వైపు ప్రాణాలు పోతున్నా, రోగాలు లేవని ఉన్నతాధికారులకు నివేదికలు ఇస్తున్నారు. ఎవరికి వారు ఇది తమ బాధ్యత కాదంటూ తప్పించుకుంటున్నారు. దోమ కాటుతో ప్రజలు మలేరియా, డెంగ్యూ తదితర వ్యాధుల బారిన పడి ఇక్కట్ల పాలవుతున్నారు. దోమల నియంత్రణపై ప్రభుత్వం కనీస బాధ్యత తీసు కోవడం లేదు. దీంతో ప్రజలు వ్యాధులతో ఆసుపత్రుల పాలవుతున్నారు. పారి శుద్ధ్య లోపంతో విజృంభణ ఉమ్మడి తిరుపతి జిల్లాల వ్యాప్తంగా గ్రామాల్లో దోమల వ్యాప్తి అధికమైంది పంచా యతీలు, మున్సిపాలిటీలో పారిశుద్ధ్యం లోపించడంతో దోమల ఉత్పత్తి ఎక్కువైంది. దోమకాటుతో ప్రజలు వివిధ రకాల వ్యాధుల బారిన పడుతున్నారు.

మిగతా 5లో..







హోంగార్డుల సేవలు

## ప్రశంసనీయం

హోంగార్డుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి — చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి

**చిత్తూరు(క్రైమ్), మేజర్‌న్యూస్:** 63వ హెూంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవాన్ని చిత్తూరు ఆర్మ్డ్ రిజర్వ్ గ్రౌండ్‌లో జిల్లా పోలీసులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ తుషార్ డూడి, గౌరవ వందనం స్వీకరించి, హెూంగార్డ్స్ నిర్వహించిన కవాతు ప్రదర్శనను అభినందించారు. ఎస్పీ మాట్లాడుతూ దేశంలో 1946లో హెూంగార్డ్

మిగతా 4లో..

పాట్నాలో టిటిడి ఆలయం నిర్మాణానికి

## బీహార్ ప్రభుత్వం అంగీకారం

10.11 ఎకరాల భూమి కేటాయింపు

అభినందించిన ఏపీ సీఎం, మంత్రి లోకేశ్, టిటిడి ఛైర్మన్

..వివరాలు 8లో..






## తుడా పరిధిలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వండి

- జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్
- తుడా పరిధిలోని గ్రామాల అభివృద్ధి పనులకు ప్రాధాన్యత తుడా చైర్మన్ సి.దివాకర్ రెడ్డి
- తుడా అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేద్దాం
- ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ తుడా ఉపాధ్యక్షురాలు ఎన్.మౌర్య

8లో..

## రేపటి నుంచి స్పాట్ అడ్మిషన్లు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వీయూలో పీజీ స్పాట్ అడ్మిషన్లకు తేదీలను రిజిస్ట్రార్ భూపతి నాయుడు శనివారం ప్రకటించారు. స్పాట్ అడ్మిషన్లకు సంబంధించి ఈనెల 8వ తేదీ సోమవారం ఎంకామ్, కామర్స్ అండ్ కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు, 9వ తేదీన ఎంఎస్సీ విద్యార్థులకు, 10వ తేదీన ఎంఏ ఆర్ట్స్ కోర్సులకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి ప్రాధాన్యత ఏపీ పీజీసెట్-2025లో అర్హత సాధించిన వారికి ఇవ్వడం జరుగుతుందని, రెండవ ప్రాధాన్యతలో నాన్ సెట్ విద్యార్థులకు అవకాశం ఇస్తామని తెలియజేశారు. ఆసక్తి అర్హత గల విద్యార్థులు వర్సిటీలోని డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ కార్యాలయంలో హాజరుకావాలని కోరారు. మరిన్ని వివరాలకు 0877- 2248589 నంబర్ నందు సంప్రదించాలని సూచించారు.

### సెట్ అర్హత సడలింపు

స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియలో ఏపీ పీజీ సెట్-2025 అర్హత ప్రామాణికాన్ని ఉన్నత విద్యామండలి సడలించింది. సెట్లో అర్హత పొందిన, సెట్ పరీక్షకు హాజరుకాకపోయినా డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఎంఏ, ఎంకాం, ఎమ్మెస్సీ కోర్సులల్లో చేరేందుకు అనుమతినిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో వర్సిటీ మిగిలి ఉన్న సీట్ల భర్తీకి సుగుమం ఏర్పడింది. దీంతో ఈ ఏడాది కనీసం 60శాతం సీట్లు భర్తీ అయ్యేనా అంటూ అధ్యాపకులు, వర్సిటీ అధికారులు ఎదురు చూస్తున్నారు.

## ఘనంగా విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళా శాలలో ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్స వం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు జిల్లా స్థాయిలో జరిగిన విభిన్న ప్రతిభావంతుల పోటీలలో ఎస్పీడబ్ల్యూ కళాశాల విద్యార్థినులు పలు క్రీడా పోటీలల్లో ప్రతిభ కనబరిచి కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా శనివారం కళాశాలల్లో పత్రిభ చూపిన విభిన్న ప్రతిభావంతులను ప్రిన్సిపల్ డాక్టర్ టి నారాయణమ్మ ప్రత్యేకంగా అభినందించారు. ఆమె మాట్లాడుతూ అకడమిక్ విద్యతో పాటు కళాశాలలోని విభిన్న ప్రతిభావంతులు క్రీడల్లో రాణించడం కళాశాలకు గర్వకారణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి డాక్టర్ భారతి, కోచ్ పద్మశ్రీ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గురవయ్య నాయుడు ఎస్టీ కాలనీలో నిత్యావసర వస్తువులు పంపిణీ

### - తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు



**తొట్టంబేడు, మేజర్న్యూస్:** తొట్టంబేడు మండలం ఇలగనూరు పంచాయతీ గురవయ్య నాయుడు ఎస్టీ కాలనీలో గురవయ్య నాయుడు జ్ఞాపకార్థంగా గత 20 సంవత్సరాలుగా నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా శనివారం అన్ని రకాలు నిత్యాసర వస్తువులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు గాలి మురళి నాయుడు, వట్టికుండల మునిరత్నం నాయుడు, లెక్కల రవి నాయుడు, ముని కుమార్, కురుగొండ బుజ్జి నాయుడు, పెయ్యిలు కస్తూరయ్య తదితర నాయకులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హోరా హోరీగా క్రీడా పోటీలు

**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్న్యూస్** ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సాంస్కృతిక కళాత్మక రంగాలలో పోటీలు ఘనంగా నిర్వహించారు. శనివారం జరిగిన రెండవ దశ వివిధ అంశాలలో 19 కళాశాలల నుండి విద్యార్థిని విద్యార్థులు వివిధ క్రీడా పోటీలలో హెూరాహెూరీగా పోటీపడ్డారు. రెండో రోజు టేబుల్ టెన్నిస్, వాలీ బాల్, చదరంగం, వ్యాసరచన, వకృత్వ, పెయింటింగ్, కార్టునింగ్, వంటి అంశాలలో పోటీలు నిర్వహించమని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం రెడ్డిశేఖర్ తెలిపారు. అనంతరం వెటర్నరీ కళాశాల ఆడిటోరియంలో వివిధ సాంస్కృతిక అంశాలలో భరతనాట్యం, జానపద నృత్యాలు వంటి అంశాలలో వివిధ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పోటీపడ్డారు. ఈ కార్యక్రమాలలో వర్సిటీ విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ జి రామచంద్రరావు, డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ చెరుకూరి శ్రీనివాసరావు, కళాశాల విద్యార్థి వ్యవహారాల ఇన్చార్జ్ డాక్టర్ కే హరిప్రసాద్ పాల్గొన్నారు.





## రాజ్యాంగ సృష్టికర్త డా.బి.ఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి



**శాంతిపురం, మేజర్ న్యూస్:** శాంతిపురం మండల సచివాలయం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నివాళులు అర్పించి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనియడారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రకాష్ బాబు మండల సచివాలయ సిబ్బంది, జూనియర్ అసిస్టెంట్ నంజుండరావు వాసు పంచాయతీ కార్యదర్శులు రవి నాయక్ నరేష్ గ్రామ రెవెన్యూ అధికారులు భాను ప్రకాష్ శివమ్మ ఆనంద్ శ్రీనివాసులు ప్రసన్న కుమారి అనిల్ పాల్గొన్నారు.



## గ్రామీణ కళాకారుల అభివృద్ధి సంఘం ఏర్పాటు

**యర్రావారిపాలెం, మేజర్ న్యూస్:** యర్రావారి పాలెంలో తిరుపతి జిల్లా గ్రామీణ కళాకారుల అభివృద్ధి సంఘం మండల కమిటీను ఏర్పాటు చేసినట్లు వ్యవస్థాపక అధ్యక్షులు ధనాసి వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి డి. నాగ రాజమ్మ లు తెలిపారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గ్రామీణ కళాకారుల అభివృద్ధి సంఘం ను ప్రారంభించడం జరిగిందన్నారు. అలాగే యర్రావారి పాలెం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని తెలిపారు. మండల అధ్యక్షులుగా పులిచెర్ల ఉషారాణి, ఉపాధ్యక్షులుగా పిల్లిల్ల రెడ్డెప్ప, ప్రధాన కార్యదర్శి కాలువ పల్లి ఉమా మహేష్, కోశాధికారిగా కాల్వపల్లి గణేష్‌లను ఎన్నుకోవడం జరిగిందన్నారు. అనంతరం తహసీల్దార్ వాసు దేవ కుమార్ కు గ్రామీణ కళాకారుల అభివృద్ధికి సహకరించాలని వినతి పత్రం సమర్పించడం జరిగిందన్నారు. అనంతరం తహసీల్దార్‌కు ఘనంగా సన్మానించారు.

## ఇన్ఫోసిస్‌కు శ్రీరామ విద్యార్థులు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** కరకంబాడి రోడ్డులోని శ్రీరామ ఇంజనీరింగ్ కాలేజ్లో ఆఖరి సంవత్సరం చదువుతున్న ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రతిష్టాత్మకమైన ఇన్ఫోసిస్ కంపెనీలు ఉద్యోగాలు సాధించారు. కళాశాలలో ఏపీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇన్ఫోసిస్ ప్రాంగణ ఎంపికలో సమారు ఆరు మంది విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి మాట్లాడుతూ కళాశాలల్లో చేరిన విద్యార్థులకు ఉన్నత స్థాయి ఉపాధి, ఉద్యోగాలే లక్ష్యంగా యాజమాన్యం, అధ్యాపకులు పనిచేస్తున్నారని తెలిపారు. ఇందుకు నిదర్శనమే ఇన్ఫోసిస్ కు శ్రీరామ కళాశాల విద్యార్థుల ఎంపికకావడమని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను సెక్రటరీ మన్నెం రామిరెడ్డి, డైరెక్టర్ మన్నెం అరవింద్ కుమార్రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ జయచంద్ర, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వాసు, అధ్యాపకులు అభినందించారు.




## రాజ్యాంగ రూపశిల్పి అంబేద్కర్ : డీఈఓ




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్న్యూస్** భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్ కుమార్ అన్నారు. శనివారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ఐటీ సెల్ అధికారి ధనుంజయ నాయుడు, అకడమిక్ మానిటరింగ్ అధికారి డా.చంద్రశేఖర్ నాయుడు, సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు డా.సుధాకర్, మీనాక్షి, సారథి, పుష్ప, భువనేశ్వరి, విద్యాశాఖ, సమగ్ర శిక్ష కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని బంజారా సేవా సంఘం నాయకులు ఉద్ఘటించారు. ఈ సందర్భంగా బంజారా సంఘం నాయకులు హథిరాం బాలాజీ ఆలయ వ్యవస్థాపకులు బుక్కే శివ నాయక్, టిడిపి, గిరిజన టిడిపి సీనియర్ నాయకులు వెంకటరమణ నాయక్ అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు గంగులయ్య, గిరిజన బంజారా సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కార్పెంటర్లకు వర్క్ షెడ్స్ నిర్మిస్తాం..

### -ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** నగరంలోని కార్పెంటర్లకు షెడ్లను నిర్మించి ఇస్తామని తిరుపతి శాసనసభ్యుడు ఆరణి శ్రీనివాసులు హామీ ఇచ్చారు. కార్పెంటర్ సంక్షేమ సంఘం సమావేశం పద్మావతిపురంలోని కార్యాల యం లో శుక్రవారం మధ్యాహ్నం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. 30 ఏళ్ళుగా తాము వర్క్ షెడ్స్ లేక ఇబ్బందులు పడుతున్నట్లు కార్పెంటర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కెవి.రత్నం ఆచ్చారి చెప్పారు. అలాగే వలస కార్మికులను వ్యాపారులు తీసు కొచ్చి తమకు గిట్టుబాటు ధర దక్కకుండా చేస్తున్నారని వాపోయారు. మరోవైపు టింబర్ డిపోలు అనుమ తులు లేకున్నా తలుపులు, కిటికీలు, ఇంటీరియర్ సామాగ్రీ తయారు చేసి తమ పొట్టకొడుతున్నారని విచారం వ్యక్తం చేశారు. సమస్యలను పూర్తిగా విన్న ఎమ్మెల్యే కార్పెంటర్ల కోరిక మేరకు వర్క్ షెడ్స్ నిర్మించి ఇస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుపతి కార్పెంటర్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్రబాబు, ఉపా ధ్యక్షుడు అంబికాపతి ఆచారి, కార్యదర్శి కుప్పాచ్చారి, కోశాధికారి దేవరాజాచారి, రెడ్డి బాబు, శంకరాచారి, టి.రమేష్, టి.మణి ఆచారి, ఏ.వెంకటేష్ తదితర కార్పెంటర్లు పాల్గొన్నారు.

## పదవ తరగతి వందరోజుల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### -ఎంఈఓ ఎన్.మల్లికార్జునరావు



**తడ, మేజర్ న్యూస్:** పదోతరగతి విద్యార్థులకు 100 రోజుల కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని ఈ నూరు రోజులు కార్యక్రమంలో ప్రతిరోజు సాయంత్రం (రెండో శనివారం, ఆదివారం, తప్ప )పరీక్ష 4 గంటల నుండి 5 గంటల వరకు నిర్వహింపబడుతుందని పండుగ రోజులు సెలవు దినములుగా ఉంటాయని రెండవ శనివారము, ఆదివారం రోజులలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు క్లాసులు జరుగుతాయని గ్రాండ్ టెస్టులు మరియు ప్రీ ఫైనల్ ఎగ్జామ్స్ జరుగుతాయని మార్చి 16 నుండి పబ్లిక్ పరీక్షలు పదవ తరగతికి ప్రారంభమవుతాయని అప్పటివరకు విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు స్కోర్ చేయాలని మండల విద్యాశాఖ అధికారి ఎన్ మల్లికార్జునరావు విద్యార్థులను కోరారు. జిల్లాలో తడ మండలాన్ని ఉన్నత స్థానంలో నిలబెట్టాలని అన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి మల్లికార్జున రావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తడ నందు విద్యార్థులతో 100 రోజుల ప్రణాళిక గురించి వివరించి , సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మొదటి పరీక్షగా ఫిజిక్స్ పరీక్షను నిర్వహించారు. వీరితోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హరిత మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా 4వ బాలల సైన్స్ ఫెస్టివల్ ప్రారంభం



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** శనివారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక రీజనల్ సైన్స్ సెంటర్ నందు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కె.శ్రీనివాస్ నెహ్రూ ఆధ్వర్యంలో తిరుపతి బాలోత్సవం వారి సహకారంతో 6,7 తేదీలలో రెండు రోజులపాటు జరిగే వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ డాక్టర్ నారాయణ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సైన్స్ ఫెయిర్ లో భాగంగా విద్యార్థులు రూపొందించిన 70 వినూత్న స్టెమ్ నమూనాలను ఆయన ఆసక్తిగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ మనస్తత్వాన్ని పెంపొందించడంలో ఇటువంటి ప్రదర్శనల యొక్క పరివర్తన శక్తి గురించి విద్యార్థులకు వివరించారు. పాఠ్యపుస్తకాలకు మించి ఆలోచించాలని నిర్భయంగా పరిష్కారాలను అన్వేషించాలని, పురోగతికి ఆధ్యం పోసే పరిశోధన స్ఫూర్తిని పొందాలని సూచించారు. కష్టపడి పని చేయడమే కాకుండా తెలివిగా కూడా పనిచేయాలని, భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారే దిశగా వారి సృజనాత్మకత అలాగే క్రమశిక్షణను వినియోగించుకోవాలని విద్యార్థులకు పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమం బాలోత్సవం ప్రతినిధులు మల్లారపు నాగార్జున సమక్షంలో టెంకాయల దామోదరం అధ్యక్షత వహించారు.

# రేషన్ షాపులను తనిఖీ చేసిన తహసిల్దార్



**వాకాడు మేజర్‌న్యూస్ :** మండలంలోని కల్లూరు కొత్తపాలెం, ముట్టెంబాక గ్రామంలోని శనివారం మండల తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ రేషన్ షాపులపై ఆకస్మికంగా తనిఖీ చేశారు. సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాలు మేరకు రేషన్ షాపుల పై తనిఖీ చేశామన్నారు. షాపులు వద్ద రేషన్ కొలతలను క్షుణంగా పరిశీలించారు, రేషన్ మిషన్ అప్డేట్ పూర్తిస్థాయిలో వివరాలను తెలుసుకున్నారు, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం లబ్ధిదారులకు రేషన్ తోపాటు ప్రభుత్వం అందిస్తున్న నిత్యావసర వస్తువులన్నీ సరఫరా చేయాలని సూచించారు, ఎలాంటి అవకతవకలకు పాల్పడిన తమ దృష్టికి వస్తే చర్యలు తప్పు అని హెచ్చరించారు. ఆయన వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్, వీఆర్వో అరుణ, రేషన్ దుకాణం దారులు ఉన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి



**గూడూరు, మేజర్ న్యూస్:** వాహనదారులు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని రూరల్ ఎస్ఐ తిరుపతయ్య సూచించారు. శనివారం ఉదయం వాహనాలు తనిఖీ సమయంలో డ్రైవింగ్ చేసే సమయంలో ఇంటి వద్ద కుటుంబ సభ్యులు తమ కోసం ఎదురుచూస్తారని గుర్తుంచుకుని ముందుకు సాగాలని గుర్తు చేశారు. ఇందులో భాగంగానే హెల్మెట్ ధరించని వాహనదారులకి జరిమానాలు రూపంలో శిరస్త్రాణం కొనుక్కొని, అక్కడే తలకి ధరించేలా చేశారు. శిరస్త్రాణం దరించి విలువైన ప్రాణములు కాపాడుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రూరల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనాలను నడిపితే కఠిన చర్యలు : అర్బన్ సీఐ



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహ నాలు నడుపుతున్న 14 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు అర్బన్ సీఐ బాబి తెలిపారు. వీరిని శనివారం పట్టణంలోని ఎఫ్ సి కోర్టుకు హాజరు పరిచినట్లు తెలిపారు. దీంతో న్యాయమూర్తి మీనాక్షి సుందరి విచారించి ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున మొత్తం 14 మందికి రూ.1.40 లక్షలు జరిమానా విధించినట్లు సీఐ తెలిపారు. మరల మద్యం తాగి పోలీసులకు పట్టుబడితే జరిమానాతోపాటు జైలు శిక్ష కూడ విధిస్తారన్నారు. అదే విధంగా మైనర్లు వాహనాలు నడపవద్దని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని తెలిపారు. తల్లితండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని అదేవిధంగా సైలెన్సర్లు మార్చి వాహనాలు నడపవద్దని సూచించారు.

# ఘనంగా ముగిసిన "హాకింగ్స్ పాఠశాల" వార్షిక మహోత్సవం



**కుప్పం, మేజర్‌న్యూస్:** పట్టణంలోని "హాకింగ్స్ ఇంటర్నేషనల్ స్కూల్" నందు శనివారం అత్యంత వైభవంగా, అంబరాన్నంటే సంబరంలా ఎంతో ప్రతిష్టాత్మకంగా 7వ వార్షిక మహోత్సవాన్ని నిర్వహించడం జరిగిందని పాఠశాల వ్యవస్థాపకులు హాఫీజ్ తెలి పారు. ఈ సందర్భంగా హాఫీజ్ మాట్లాడుతూ విద్యార్థుల చక్కటి చదువులకు దీటుగా వారిలోని సహపాఠ్య కార్యక్రమాలైన కళలను, ప్రతిభను, నైపుణ్యాన్ని ప్రదర్శించడంలో భాగమే ఈ వార్షికోత్సవమని తెలిపారు. ఈ వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా విశ్రాంత ప్రధానా చార్యులు, శాస్త్రవేత్త డాక్టర్ వి.కె.జయ రాఘవేంద్ర రావు, "గ్లోబల్ ప్రిన్సిపల్స్ అసోసియేషన్" వ్యవస్థాపకులు డాక్టర్ పల్లవి అదేవిధంగా ప్రత్యేక అతిథులుగా ఎంతోమంది ప్రేక్షకుల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న జబర్దస్త్ టీమ్ బుల్లెట్ భాస్కర్, నరేష్, జితేందర్, ఫైమా విచ్చేయడం పట్ల సంతోషాన్ని వెలిబుచ్చారు. జబర్దస్త్ టీమ్ వారి నటన, కామెడీ తల్లిదండ్రులను, విద్యార్థులను ఎంతగానో అలరించాయని, అందుకు ప్రేక్షకుల ఆనందానికి అవధులు లేవని అభివర్ణించారు. పాఠశాల డైరెక్టర్ ప్రధానాచార్యులు షబీర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కూడా ఎంతో విశిష్టతతో వార్షికోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఇందులో ఎటువంటి సందేహం లేదని కితాబిచ్చారు. విద్యా ప్రమాణాలలో గాని సహ పాఠ్య కార్యక్రమాలలో గాని కొరత ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రఫిక్, మల్లికార్జున్, డాక్టర్ సురేష్ మునిరత్నం, దుర్గాప్రసాద్ మరియు పాఠశాల ఉప ప్రధానాచార్యులు అరుణాసింగ్ చౌహాన్, కిండర్ గార్టెన్ కో-ఆర్డినేటర్ నదియా, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాలు ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేయాలి : ఎమ్మెల్యే పాశం



**గూడూరు, మేజర్‌న్యూస్:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఏ ఒక్కరి బాగో కాదని ప్రతి ఒక్కరికి స్ఫూర్తి ప్రదాత అయిన ఆయన విగ్రహాలను దళిత వాడల్లో కాకుండా ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ సేవా సంఘం ఆధ్వర్యంలో వాటర్ ట్యాంక్ వద్దగల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని అన్ని వర్గాల ప్రజలు చేస్తే బాగుంటుందన్నారు. అంబేద్కర్ విగ్రహాలు దళితవాడల్లో, గిరిజన కాలనీలో కాకుండా ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేస్తే బాగుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినటువంటి నా మిత్రుడు వేగూరు రాజేంద్రప్రసాద్ అతని మిత్రులకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చెంచు నారాయణ, టీచర్ ప్రతాప్, లాయర్ వసంత్, పాలెటి విజయ్, రవి, మోహన్, బొడ్డు కృష్ణయ్య, రమణయ్య, మనపాటి శ్రీను, భూతాటి, తూపిలి శ్రీను, పసల వెంకటేశ్వర్లు, చిరంజీవి, సాయి, పర్వతాల బ్రదర్స్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# బాలల సంపూర్ణ వికాసమే బాలోత్సవ లక్ష్యం : ఎమ్మెల్యే అమర్‌నాథ్‌రెడ్డి

**పలమనేరు మేజర్‌న్యూస్:** బాలల పరిపూర్ణ వికాసానికి కృషి చేయటమే లక్ష్యంగా పెట్టుకుని బాలోత్సవాన్ని నిర్వహించారని ఎమ్మెల్యే అమర్నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం పలమనేరులోని ఓఎల్ ఎల్ పాఠశాలలో పలమనేరు బాలోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ 3000 మందికి పలు రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందించటం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా బాలోత్సవ విజయవంతానికి కృషి చేసిన బాలోత్సవకమిటీ అధ్యక్షులు పి. తులసినాథం నాయుడు, ప్రధాన కార్యదర్శి ఎం ఎస్ యుగంధర్ బాబును, కమిటీ సభ్యులను



అభినందించారు. పిల్లల్లో దేశభక్తి, విలువలు పెంచడానికి ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేయాలన్నారు. బాలోత్సవ కమిటీ అధ్యక్షులు తులసినాథం నాయుడు మాట్లాడుతూ పిల్లల్లో అంతర్గతంగా ఉన్న శక్తులను బయటకు తీయడానికి ఈ బాలోత్సవం అన్నారు. పిల్లలు ఆసక్తులకు అనుగుణంగా వారిని ముందుకు తీసుకువెళ్లడమే బాలోత్సవ ఉద్దేశ్యం అన్నారు. బాలోత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎమ్మెస్ యుగంధర్ బాబు మాట్లాడుతూ 3000 మందికి 50 విభాగాలుగా పోటీలు నిర్వహించి 250 మందికి బహుమతులు అందించడం తోపాటు పాల్గొన్న వారందరికీ ప్రశంసాపత్రాలు పుస్తక బహుమతులు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో బాలోత్సవ కమిటీ సభ్యులు జీవి రమణ, మాధవరెడ్డి,, శ్రీరామచంద్రమూర్తి, సిద్ధార్థ, పుష్ప, హిమజ, నరేంద్రబాబు, సీతారామయ్య, గిరిధర్ మూర్తి, సుదర్శనాచారి ఆనంద్ బెన్, కుమార స్వామి, పురుషోత్తం, ఆనంద తీర్థరావు, జె టి డి ధనంజయ, నరసింహులు, బ్రహ్మానందం, మున్సిపల్ కమిషనర్ రమణ రెడ్డి పలమనేరు బాలాజీ, ఎంఈఓ లు వేణుగోపాల్ రెడ్డి, బాలసుందరం, దేవేంద్ర, రజిని, రాజశేఖర్, భాస్కర రామారావు, ఆనంద్ బాబు, తదితరులతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధి అవకాశాలతోనే సరైన సమాజం నిర్మాణం: ఎమ్మెల్యే పాశం



**గూడూరు, మేజర్‌న్యూస్:** చదువుకున్న ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పనతోనే సమ సమాజ స్థాపన ఏర్పడుతుందని ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ పేర్కొన్నారు. శనివారం ఉదయం ఏపిఎస్ఎస్‌డి ఆధ్వర్యంలో ప్రభుత్వం నిరుద్యోగ యువతకి ఉద్యోగం అవకాశాలు కల్పించే కార్యక్రమంలో భాగంగాడిఆర్‌డబ్ల్యు కళాశాలలో జరుగుతున్న జాబ్ మేళా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ముందంజ లో ఉండాలని సీఎం చంద్రబాబు నాయుడు నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు. నిరుద్యోగ యువతకు సరైన నైపుణ్యాలను అందించడమే కాకుండా ఉద్యోగ కల్పనకు పరిశ్రమలను తీసుకొస్తున్నట్లు తెలిపారు. అధికారంలోకి రాగానే నారా లోకేష్ బాబు యువతకు మాటిచ్చిన మేరకు 20 లక్షల మందికి ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే ప్రతి నెల ఏపిఎస్ఎస్‌డి ద్వారా జాబ్ మేళా నిర్వహించి యువతకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ పరిశ్రమల ద్వార ఎంపికైన యువతీ యువకులకు అపాయింట్మెంట్ పత్రాలను ఎంఎల్ఏ అందచేశారు. కార్యక్రమంలో పులిమి శ్రీనివాసులు, సోమిశెట్టి చెంచురామయ్య, అబ్దుల్ రహీమ్, బిల్లు చెంచురామయ్య, వాటంబేటి శివకుమార్ వివిధ శాఖల అధికారులు, నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తి యువత కొనసాగించాలి



**గూడూరు, మేజర్‌న్యూస్:** బడుగు బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చేసిన సేవలు ప్రతి ఒక్కరు కొనసాగించాలని జనసేన పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నెల్లూరుజిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖరరావు కోరారు. బిఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నాగార్జున, నవీన్ రాజు, రవికుమార్, సునీల్, మధుసూదన్, మణి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ జన్మనిస్తే... హెల్మెట్ పునర్జన్మనిస్తుంది



**పెళ్లకూరు మేజర్‌న్యూస్ :** అమ్మ జన్మనిస్తే హెల్మెట్ పునర్జన్మనిస్తుందని, హెల్మెట్ లేని ప్రయాణం ఖచ్చితంగా యమలోకానికి సోపానమని , రహదారి భద్రతా సూత్రాలు పాటించడం మన జీవితాలకు రక్షణ అని పెళ్లకూరు మండల ఎస్సై కె.నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ఆదేశాలు మేరకు, నాయుడుపేట డిఎస్పీ చెంచుబాబు ఆధ్వర్యంలో, నాయుడుపేట రూరల్ ఇన్స్పెక్టర్ సంఘమేశ్వర్ రావు సూచనలతో మండలంలోని తల్వాయిపాడు ఉండర్ బ్రిడ్జి నందు వాహనాలను తనిఖీ చేశారు. అనంతరం అయన మీడియా తో మాట్లాడుతూ ప్రతి రోజు ద్విచక్ర వాహన దారులకు, రోడ్డు భద్రతా నియమాలు, హెల్మెట్ ప్రాముఖ్యత గురించి ప్రజలకు ప్రతి రోజు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. హెల్మెట్ దరించడం వలన అటువంటి మరణాలు నుండి మనకు మనం కాపాడుకోగలం అని తెలిపారు. అలాగే డ్రైవింగ్ వృత్తి చాలా భాధ్యతతో కూడుకున్నదని, తమ ప్రజలు వాహనాలు నడిపేటప్పుడు ఎదుటవారి ప్రాణాలు కాపాడుకోవాలని, అలానే మన ప్రాణాలు సైతం కాపాడుకోవాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎస్సై కె.నాగరాజు తెలియచేసారు.

# అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి

**-ఏపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్ గురవయ్య**



**తిరుపతి సిటీ, మేజర్ న్యూస్:** నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలని ఏపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్ (టెక్నికల్-హెచ్ఆర్ డి) కె. గురవయ్య కోరారు. ఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కె. గురవయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమాజంలో శాంతి స్థాపనకు ఆయన కృషి చేశారని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సంస్థ అభివృద్ధికి తమవంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు కె. ఆదిశేషయ్య, ఎం. మురళి కుమార్, పి. సురేంద్ర నాయుడు, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ ఎం.జనార్దన్ నాయుడు, జాయింట్ సెక్రెటరీ ఎం.గోపాలకృష్ణ, జనరల్ మేనేజర్లు వెంకటరాజు, ప్రసాద్, భాస్కర్ రెడ్డి, జగదీష్, శ్రీకాంత్, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ నాయకులు జయరామ్ తదితరులు పాల్గొన్నారు.

# హోంగార్డుల సేవలు ప్రశంసనీయం

**(మొదటిపేజీ తరువాయి)**

వ్యవస్థ ప్రారంభమై, 1963 డిసెంబర్ 6న స్వచ్ఛంద సేవా దృక్పథంతో మరింత శక్తి వంతమైన రూపంలో ఆవిర్భవించిందని



తెలిపారు. గత 62 ఏళ్లుగా హోంగార్డ్స్ పోలీసులతో సమానంగా శాంతిభద్రతల పరిరక్షణ, రాత్రి గస్తీ, సీసీటీఎన్ఎస్ కార్యకలాపాలు తదితర రంగాల్లో విశేష సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు. కొన్ని సందర్భాల్లో పోలీసులకంటే హోంగార్డ్స్ క్రమశిక్షణ, పనితీరు మరింత మెరుగ్గా ఉంటుందని అభి నందించారు. అవినీతికి దూరంగా ఉండి ప్రజల సేవలో అంకిత భావంతో పనిచేయాలని సూచించిన ఎస్పీ, ఉద్యోగ సంబంధిత ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తమను సంప్రదించాలని హోం గార్డ్స్‌కు సూచించారు. కార్యక్రమంలో ఉత్తమ సేవలందించిన 13 మంది హోంగార్డ్స్‌కు 'ఉత్కృష్ట' 'అతిఉత్కృష్ట సేవాపతకాల'ను ప్రదానం చేశారు. స్పోర్ట్స్ మీట్ విజేతలను అలాగే 2024లో ప్రతిభ కనబరిచిన వారిని సర్టిఫికేట్‌లతో సత్కరించారు. విద్యలో మెరుగైన ప్రతిభ చూపిన హోంగార్డ్స్ పిల్లలకు (10వ తరగతి నుంచి ఎం.టెక్ వరకు) స్కాలర్‌షిప్‌లను అందజేశారు. తరువాత ఎస్పీ తుషార్ డూడి జెండాఊపి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ ఆర్మ్డ్ రిజర్వ్ కార్యాలయం



నుంచి ప్రారంభమై గాంధీ కూడలి, ఎమ్మెస్సార్ కూడలి వరకు సాగి తిరిగి పోలీస్ కార్యాలయంలో ముగిసింది.ప్రస్తుతం జిల్లాలో 357 మంది హోంగార్డ్స్ శాంతి భద్రతల బాధ్యతలు నిర్వర్తిస్తుండగా, 139 మంది వివిధ శాఖల్లో డెప్యుటేషన్‌పై పనిచేస్తున్నట్టు అధికారులు తెలిపారు. హోంగార్డ్స్ కోసం ఏర్పాటు చేసిన బెనిఫిట్ ఫండ్ ద్వారా గాయపడినప్పుడు రూ.20,000, మరణించినప్పుడు తక్షణ సహాయం గా రూ.20,000, రిటైర్మెంట్ సమయంలో రూ.3,50,000 అంద జేస్తున్నట్లు వెల్లడించారు. హోంగార్డు సంక్షేమ పథకాలు,విధిలో మర ణించిన హోంగార్డ్స్‌కు రూ.3.50లక్షల ఆర్థిక సహాయం,నెలకు రూ.50 హోంగార్డు వెల్ఫేర్ ఫండ్‌కు రికవరీ, మహిళా హోంగార్డుల కు 3 నెలల వేతనతో కూడిన ప్రసూతి సెలవు,కుమార్తె వివాహానికి రూ.5,000 సహాయం,నెలకు 2 రోజులు వేతనంతో కూడిన సెలవు, పిల్లలకు రూ.1,000-4,000వరకు మెరిట్ స్కాలర్‌షిప్పు, హజ మరణం రూ.15,000, ప్రమాద మరణం రూ.20,000,పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో 8%-25% వరకు రిజర్వేషన్, 32 ఏళ్ల గరిష్ట వయోపరిమితికేంద్ర ప్రభుత్వం అందించే పిఏఎంఎస్‌బి వై, పిఎంజెజెబివై ప్రమాద బీమా, ఆక్సిస్ బ్యాంక్ ద్వారా రూ.30 లక్షల అదనపు ప్రమాద బీమా. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాజశేఖర్ రాజు, డీఎస్పీలు సాయినాథ్, చిన్ని కృష్ణ, మహబూబ్ బాషా, టౌన్ ఇన్స్పెక్టర్లు మహేశ్వర, నెట్టికంటయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# భక్తుల రద్దీ దృష్ట్యా గంగమ్మ ఆలయ విస్తరణ పనులకు శ్రీకారం

**పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తాతయ్య గుంట గంగమ్మ ఆలయానికి రోజురోజుకు పెరుగుతున్న భక్తుల రద్దీ దృష్ట్యా భక్తులకు మరిన్ని మెరుగైన సేవలు అందిం చేందుకు ఆలయ పాలకమండలి ఛైర్మన్ నైనార్ మహేష్‌యాదవ్ నేతృత్వంలో పాలకమండలి ఆలయవిస్తరణ పను లకు శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యం లో శనివారం ఆలయ విస్తరణ పనులను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసు



లు చేతులమీదుగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ తాతయ్యగుంట గంగమ్మ ఆలయ విస్తరణ పూర్తిస్థాయిలో చేస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. భక్తుల రద్దీ పెరుగు తున్న దృష్ట్యా అన్ని మౌళిక వసతుల కల్పనకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఆయన చెప్పారు. ఆలయంకు వాయువ్య దిశలో ఉన్న ఇంటిని దాతల ఇచ్చిన యాభై లక్షలతో ఆలయయాజమాన్యం కొనుగోలు చేసింది. ఆఇంటి పత్రాలను యజమాను రాలు మంజుల శనివారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుకు అందచేశారు. అనంతరం ఆ ఇంటి కూల్చివేత పనులను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. ఎంతో మహిమ గల తాతయ్యగుంట గంగమ్మ తల్లిని దర్శించుకునే భక్తుల సంఖ్య పెరుగుతున్న దృష్ట్యా ఆలయ విస్తరణను ప్రభుత్వం చేపట్టిందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. గంగమ్మ తల్లి ఆశీసు ్సలతో ఈశాన్యంలోని బిల్డింగ్ యజమాని ఆలయానికి ఆ బిల్డింగ్ ఇస్తే దాతల సాయంతో విస్తరణ పనులను పూర్తి చేస్తామని ఆయన చెప్పారు. టిటిడి ఆలయ అభివృద్ధి పనులకు మూడు కోట్ల తొంభై లక్షల రూపాయలు అందించిందని ఆయన తెలిపారు. గంగమ్మ లయానికి తన ఇంటిని అమ్మిన యజమాను రాలికి, దాతలకు గంగమ్మ తల్లి ఆశీశ్శులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పోరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, తుడా ఛైర్మన్ దివాకర్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, ఏపి అర్బన్ డెవలప్మెంట్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ డైరెక్టర్ వూకా విజయ్ కుమార్, టిడిపి సీనియర్ నాయకులు మబ్బు దేవనారాయణ రెడ్డి, పులుగోరు మురళీ, జెబి శ్రీనివాస్, జనసేన నగరఅధ్యక్షులు రాజారెడ్డి, ఆలయ ఈఓ జయకుమార్, పాలకమండలి సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# నూతన ఎస్ఐ బాధ్యతలు స్వీకరణ

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు మండల సబ్ ఇన్స్పెక్టర్‌గా ఆర్.నిఖిల్ బాబు శని వారం బాధ్యతలు చేప ట్టారు. ఆయన ప్రకట న ద్వారా తెలియజేస్తూ ప్రభుత్వం ట్రైనీ ఎస్ఐ గా వాకాడుకురావడం జరిగిందని, ఆ క్రమం లోనే సాధారణ బదిలీ లో ప్రభుత్వం సబ్ ఇన్స్పెక్టర్‌గా పోస్టింగ్ వేశారని తెలిపారు.



మండలంలోని శాంతియు తంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రభుత్వ నిబంధన ఆదేశాల మేరకు పనిచేస్తానన్నారు. క్రైమ్‌పై ప్రత్యేక దృష్టి పెడతానని తెలిపారు, మండలంలోని ప్రత్యేక ప్రాంతాలలో సీసీ కెమె రాలు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంద న్నారు. ఇక్కడ పని చేసిన సబ్ఇన్స్పెక్టర్ నాగ బాబు విఆర్‌కు బదిలీ అయ్యారు.

# అంబేద్కర్ రాజ్యాంగం దిక్సూచి


**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రతి వ్యక్తి జీవన విధానం మార్గదర్శకమని, ఆ దిశగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించినరాజ్యాంగం దేశప్రగతికి దిక్సూచి గా నిలుస్తుందని ఏపీ హైకోర్టు డిప్యూటీ సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా పసల పొన్నారావు అన్నారు. జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. శనివారం వి.సి ప్రొ.జిఎస్సార్ కృష్ణమూర్తి, డి.విజయ కుమార్‌తో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రొ.రజనీకాంత్ శుక్ల, డా.సి.హెచ్.నాగరాజు, డా.కనపాలకుమార్, విభాగల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# దక్షిణ మధ్య రైల్వే డీఆర్‌యూసిసి మెంబర్‌గా గొట్టికాటి

**తిరుపతి ఎంపీ, మేరుగ మురళీధర్‌లకు గొట్టికాటి ధన్యవాదాలు**

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** దక్షిణమధ్యరైల్వే విజయవాడ డివిజన్ డీఆర్‌యూసిసి సభ్యులుగా చిట్టమూరు మండలం మొలకలపూడికి చెందిన వైయస్ఆర్సీపీ సీనియర్ నాయకులు గొట్టికాటి రవీంద్రారెడ్డి ఎంపిక య్యారు. ఆమేరకు శనివారం అధికా రికంగా ఉత్తర్వులు అందాయి. వైయస్సార్సీపీ మండలస్థాయి రాజ కీయాలలో క్రియాశీలకంగా పని చేస్తూ చిల్లమూరు ఎంపీటీసీ స్థానా న్ని గెలిపించుకున్నారు. మొలకల పూడి, చిల్లమూరు పంచాయితీ పరిధిలో వైఎస్ఆర్సీపీ బలోపేతానికి కంకణబద్ధులై పనిచేస్తున్న రవీంద్రారెడ్డి డీఆర్‌యూసిసి సభ్యులుగా ఎంపిక కావ డంపై



స్థానిక నాయకులు పలువురు హర్షం వ్యక్తం చేశారు. శు భాకాంక్షలు తెలియజేశారు. వైఎస్ఆర్సీపీ బలోపేతానికి అంకితభావంతో సుదీర్ఘకాలం పనిచేస్తున్న రవిరెడ్డికి సముచిత స్థానం దక్కిందన్నారు. తనపై నమ్మకంతో డీఆర్‌యూసిసి పదవికి సిఫారసు చేసిన తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, వైయస్సార్సీపి గూడూరు నియోజక వర్గ సమన్వయకర్త మేరుగ మురళీధర్‌లకు కృతజ్ఞతలు, అభి నందనలు తెలియజేశారు. ప్రజల కు మెరుగైన రైల్వే సేవలు, ఈ ప్రాంత సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రజా అవసరాలు, అభ్యర్థనలను ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకెళ్లి మెరుగైన సేవలందించేందుకు తనవంతు కృషి చేస్తానని మేజర్‌న్యూస్‌కు తెలిపారు.

# నవభారత నిర్మాత అంబేద్కర్ : ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** నవభారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు అంబేద్కర్ అని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. దేశంలో కుల నిర్మూలన కు పాటుపడిన గొప్ప సంఘ సంస్కర్త అంబేద్కర్ అని కొని యాడారు. శనివారం ఉదయం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సంద ర్భంగా బస్టాండ్‌సర్కిల్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి



ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు నివాళులర్పించారు. దేశంలో అంటరానితనాన్ని నిర్మూలించేందుకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని ఆయన చెప్పారు. అణగారిన, బడుగు, బలహీనవర్గాలు అభ్యున్నతికి ఆయన చేసిన కృషి మరవలేనిదని ఆయన తెలిపారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉంద'న్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిమూలం, కలెక్టర్ వెంకటేస్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, మాజీ మంత్రి పరసా రత్నం, యాదవ కార్పోరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, ఎస్సీ కార్పోరేషన్ డైరెక్టర్ కుమారమ్మ, మాజీ ఎమ్మెల్యే గాంధీ, టిడిపి క్లస్టర్ ఇన్చార్జీ శ్రీధర్ వర్మ, జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి పాల్గొన్నారు.

# రాజ్యాంగ సృష్టికర్త బి.ఆర్.అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగించాలి: కలెక్టర్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** భారతదేశ సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతిక పరిస్థితులన్నీ కూడా సరి సమానము చేసిన ఒకే ఒక వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక దర్గా కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి 69వ వర్ధంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ ఘనంగా నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, నగర మేయర్ ఆముద, చూడా చైర్మన్ కటారి హేమలత, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్‌లోని మౌఅనే గ్రామంలో రాంజీ సక్పల్ బీమాభాయ్ అనే దంపతులకు 14సంతానంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జన్మించారు. 1956 డిసెంబర్ 6న తుదిశ్వాస విడిచారు. భారతదేశ ఎల్లకాలం స్వేచ్ఛ సమానత్వంతో సోదర భావ ప్రజాస్వామ్య గణతంత్ర భావాలతో విరా జిల్లెల్ల కలలుగని వాటిని భారత రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపరిచారని పేర్కొన్నారు. జిల్లాలో ఎస్సీ గ్రామాలను అభివృద్ధి చేయడానికి సుమారు 13 కోట్ల రూపాయల జడ్పీ నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామన్నారు. వెనకబడి కులాల



ను అభివృద్ధి చేయడానికి అంబేద్కర్ ప్రత్యేక కృషి జరిపినాడని పేర్కొన్నారు. అంగన్వాడి, సోలార్ విద్యుత్తు, తాగునీటి పైపులను నిర్మాణాలు, ఓవర్ హెడ్‌ట్యాంక్ నిర్మాణం పనులు, చేతి బోర్లు మరమ్మత్తు పనులు, స్మశాన వాటిక అభివృద్ధి కొరకు చర్యలు చేపడు తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లాల ప్రజలపై దోమల దండయాత్ర

(మొదటిపేజీ తరువాయి)

జ్వరం వస్తే వైద్యం కోసం దూరంగా ఉన్న పట్టణాలకు పరుగులు తీయాల్సి వస్తోంది. దోమల నియంత్రణపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇళ్ల చుట్టూ నీరు నిలిచి దోమల ఉత్పత్తి విపరీతంగా పెరిగిందని ప్రజలు వాపోతున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా విపరీతంగా కుడుతున్నాయంటున్నారు. లక్షల్లో రక్త పరీక్షలు.. వేలల్లో పాజిటీవ్ కేసులు మలేరియా నిర్ధారణకు ప్రతి ఒక్కరికీ రక్త నమూనాలు తీస్తున్నామని అధికారులు చెబుతున్నారు. లక్షల్లో పరీక్షలు నిర్వహిస్తే వేలల్లో మాత్రమే వ్యాధులున్నట్లు నిర్ధారణ చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఏడాదికి లక్షల పైచిలుకు రక్త పరీక్షలు చేస్తుండగా.. వేలల్లో లోపల కొంత మందికే మలేరియా వచ్చినట్లు నిర్ధారిస్తున్నారు. రాపిడ్ టెస్టో కాకుండా సీరమ్ టెస్టో నిర్ధారణ అయితేనే పాజిటీవ్‌గా గుర్తించి నివారణ చర్యలు తీసుకుంటున్నారు. తప్పుడు లెక్కలతో మలేరియా, చికున్‌గున్యా తదితర వ్యాధులు నిర్ధారణ అయితే అందుకు సంబంధించి నివారణ చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. ఇదో పెద్ద ప్రక్రియ. దీనికి తోడు వ్యాధులు బయటపడితే అధికారులకు సంజాయిషీ ఇచ్చుకోవాల్సి ఉంటుంది. కేసులు పెరిగినట్లు నిర్ధారణ అయితే ఒక్కోసారి ఉద్యోగాలకే ఎసరు వస్తుంది. ఇదంతా ఎందుకు తలనొప్పని – వైద్యశాఖ ఉద్యోగులు వ్యాధులను చూపకుండా దాచేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉమ్మడి తిరుపతి జిల్లాలో ఏడాదికి వందల సఖ్యలో మరణాలు సంభవిస్తున్నా అలాంటిదేమీ లేదని వైద్యులు పేర్కొంటున్నారు.

**వైద్యుల అలసత్వం.. ప్రజలప్రాణాలు తీస్తోంది**

వైద్య ఆరోగ్య శాఖలో వైద్యుల అలసత్వం ప్రజల ప్రాణాల మీదకు తెస్తోంది. ఆరోగ్య శాఖ కార్యకర్తలు ప్రతి రోజూ ఇంటింటికి తిరిగి ప్రజల ఆరోగ్య స్థితిగతులను ఆరా తీయాలి. కానీ వీరిలో కొందరు మొక్కుబడిగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆరోగ్య కేంద్రాల్లో కొందరు వైద్యులు కూడా ఇదే రీతిన వ్యవహరిస్తున్నారు. ఎవరికి వారు విధులకు డుమ్మా కొడుతున్నారు. వచ్చిన సిబ్బంది ఆసుపత్రిలో అరకొరగా సేవలు అందిస్తున్నారు. అన్ని రోగాలకు ఒకేరకం మందు ఇస్తున్నారు. గతంలో ప్రభుత్వ ఆసుపత్రులకు 120రకాల మందులు సరఫరా అయ్యేవి. కానీ ఇప్పుడు ఇరవై రకాల మందులు కూడా సరఫరా కావడం లేదు. రోగాలు తగ్గక నెలల తరబడి ఆసుపత్రులు చుట్టూ తిరగడమే పనైపోయింది. కావున వైద్యారోగ్య శాఖ ఉన్నత అధికారులు గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్న సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. దోమలు ఎక్కువయ్యాయి ఊరి బయట నివాసం ఉన్నాం. పంట పొలాలు ఉన్నాయి. అందుకే దోమలు ఎక్కువగా ఉన్నాయి. వర్షాలు కురుస్తున్నప్పటి నుంచి దోమల బెడద ఎక్కువైంది. నివారణ మందులు వాడు తున్నా తగ్గడం లేదు. ఏం చేయాలో అర్థం కావడం లేదు. ఫ్యాన్ వేసుకుందామనుకుంటే విపరీతంగా చలిపెడుతోంది. ఎండాకాలం వచ్చే దాకా వీటిని భరించాల్సిందే.

## జిల్లా పోలీస్‌శాఖ కార్యాలయం ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**జిల్లా ఎల్.సుబ్బరాయుడు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**



భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ఘనంగా నివాళులు అర్పించింది. తిరుపతి జిల్లా పోలీస్ గ్రౌండ్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా ఎల్.సుబ్బరాయుడు అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు సమర్పించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న జన్మించి చిన్నతనం నుంచి తీవ్రమైన సామాజిక వివక్షను ఎదుర్కొన్నప్పటికీ, విద్యను ఆయుధంగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించారని చెప్పారు. బరోడా మహారాజు సాయాజీరావు గైక్వాడ్ సహాయంతో కొలంబియా విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను అభ్యసించి పీహెచ్‌డీ పట్టా పొందారు. సామాజిక న్యాయం కోసం నిరంతర పోరాటం అంటరానితనం, సామాజిక వివక్ష నిర్మూలన తన జీవిత లక్ష్యమని భావించిన అంబేద్కర్, 1931లో మహాత్మా గాంధీజీని కలుసుకొని స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించారు. రౌండ్ టేబుల్ సమావేశాల్లో పాల్గొని అణగారినవర్గాల తరపున బలమైన వాదనలు వినిపించి ప్రత్యేక హక్కులను పొందగలిగారని అలాగే స్వతంత్ర భారతదేశపు తొలి న్యాయశాఖ మంత్రిగా దేశ నిర్మాణంలో అనన్య సేవలు అందించారన్నారు. 1956 డిసెంబర్ 6న ఆయన పరమపదించారు. ఆయన వర్ధంతిని పురస్కరించుకొని, దేశానికి చేసిన విశిష్ట సేవలను స్మరించుకుంటూ నివాళులర్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అతనిపై ఎస్పీలు రవి మనోహర ఆచారి (శాంతి భద్రతలు) నివాసులు, రామకృష్ణ (తిరుమల) (ఐ/సి పరిపాలన) శ్రీనివాస రావు (సాయుధ దళం) ఏవోరమేష్ కుమార్, డీఎస్పీలు, సీఐలు ఆర్ఐలు, హెూంగార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

## అగరంపల్లిలో ఘనంగా అంబేద్కర్ వర్ధింతి వేడుకలు

**ఐరాల, (మేజర్‌న్యూస్):** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధింతి వేడుకలలో భాగంగా శనివారం ఐరాల మండలంలోని అగరంపల్లి క్రాస్ వద్ద దళిత సంఘాల నాయకులు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 69వ వర్ధింతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటాన్ని ఉంచి పూజలు నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14 వతేది మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని మౌ అనే గ్రామంలో రాంజీ సక్పల్ భీమా భాయ్ అనే గ్రామంలో దంపతులకు జన్మించారు. 1956 డిసెంబరు 6 వతేది తుది శ్వాస విడిశారు. భారతదేశ ఎల్లకాలం స్వేచ్ఛ సమా నత్తంతో సోదర భావ ప్రజాసామ్య ఘానా తంత్ర



భావాలతో విరాజిల్లెల కలలు గని వాటిని భారత రాజ్యాంగంలో పొందుపరి శారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నటరాజ, సుబ్బయ్య, రవి, వెంకటస్వామి, జయ చంద్ర, షణ్ముగం, దళితులు పాల్గోన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కి ఘన నివాళులర్పించిన కూరపాటి శంకర్ రెడ్డి



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** భారతదేశపు సంఘసంస్కర్త, రాజకీయ వేత్త, తొలిభారత స్వాతంత్ర కేంద్ర న్యాయశాఖ మంత్రి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్వర్గస్తులై ఈరోజుటికి 69 సంవత్స రాలు అవుతున్నది, ఎన్ని తరాలు మారినా ఆయన యొక్క చరిత్రను మరువలేనిది. అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లోని ధైర్యాన్ని, నిజాయితీని, పట్టుదలని, దేశం పట్ల గౌరవాన్ని మనం కూడా పెంపొందించుకోవాలని మాట్లాడుతూ సత్య వేడు తెలుగుదేశం పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సురుటుపల్లి ట్రస్ట్ బోర్డు చైర్మన్ పద్మనాభ రాజు, పిచ్చటూరు సింగల్ విండో చైర్మన్ జయచంద్ర నాయుడు, స్టేట్ ట్రేడ్ యూనియన్ డైరెక్టర్ బాలరాజు, స్టేట్ మొదలయార్ కార్పొరేషన్ డైరెక్టర్ నమశ్శివాయ, ముని చంద్రనాయుడు, నాగలాపురం పార్టీ ప్రెసిడెంట్ శ్రీనివాస్ యాదవ్, క్లస్టర్ ఎండి కుమార్, పారదీపన్, నెల్సన్ మండేలా, ఎలుమలై, సుబ్రమణ్యం, నాగరాజ్, శ్రీనివాసులు నాయుడు, ప్రేమ సెల్వ కుమార్, ప్రణీత్ రెడ్డి, జాన్సన్, కూటమి దళిత నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీజీ తొలి సెమిస్టర్ ఫలితాలు విడుదల

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ పరిధిలో దూరవిద్య ద్వారా ఎమ్మెస్సీ బోటనీ, మ్యాథ్స్, రెగ్యులర్ ఎంఏ మొదటి సెమిస్టర్ ఆర్కియాలజీ, హిస్టరీ, పాపులేషన్ స్టడీస్, సోషల్ వర్క్, సంస్కృతం, లింగ్విస్టిక్స్, ఉర్దూ, హ్యూమన్ రైట్స్, ఉమెన్ స్టడీస్ విభాగాల ఫలితాలను విడదల చేసినట్లు డీన్ ఆచార్య సురేంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు.

## మేనకూరు రామయ్య హఠాన్మరణం.. పలువురు సంతాపం

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ చిట్టమూరు మండల మాజీ అధ్యక్షులు



మేనకూరు రామయ్య (60) శనివారం మధ్యాహ్నం హఠాన్మరణం పొందారు. స్థానికులు, బాధితులు కథనం మేరకు ఆరోగ్యంగా, ఉల్లాసంగా అందరితో కలుపుగోలు తనంగా ఉండే రామయ్య శనివారం మధ్యాహ్నం ఒకసారిగా కుప్పకూలి మృతి చెందినట్లు తెలిపారు. భాజాపా మండల అధ్యక్షులుగా పని చేసిన ఆయన మృతి బాధాకరమని, పనిచేసిన నాయకుని కోల్పోవడం పార్టీకి తీరనిలోటని భాజపా సీనియర్ నాయకులు, మాజీ మండలాధ్యక్షులు దువ్వూరు శరత్ చంద్రారెడ్డి అన్నారు. జిల్లా స్థాయి నాయకుల సహకారంతో కుటుంబానికి అండగా ఉంటామని, రామయ్య మృతికి సంతాపం, కుటుంబానికి సానుభూతి తెలియజేసినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. ఆ పార్టీ నాయకులు అంజూరు అంకయ్య రామయ్య మృతికి సంతాపం, కుటుంబానికి సానుభూతి తెలియజేస్తున్నట్లు ప్రకటించారు.

# ఘనంగా సిల్వర్ ఓక్స్ ది స్కూల్ వార్షికోత్సవం

**విద్యార్థులలో ప్రతిభ ఆత్మవిశ్వాసానికి ప్రోత్సాహం విద్య సమగ్రభివృద్ధి దిశగా పాఠశాల కృషి: చైర్మన్ కేఎస్.వాసు**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విద్యార్థుల్లోని దాగివున్న ప్రతిభను వెలికితీసి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ విద్యను కేవలం పుస్తకాలకే పరిమితం చేయకుండా వారి సమగ్రాభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు పాఠశాల నిరంతర కృషి చేస్తుందని సిల్వర్ ఓక్స్ ది స్కూల్ చైర్మన్ కేఎస్ వాసు తెలిపారు. భవాని నగర్ లోని సిల్వర్ ఓక్స్ ది స్కూల్ 12వ వార్షికోత్సవం మహతి ఆడిటోరియంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వార్షికోత్సవ వేదికగా పిల్లలలో దాగివున్న ఆత్మకథను నాయకత్వ లక్షణాలకు టీం వర్క్ ప్రత్యేక సాక్ష్యమన్నారు. ప్రతి ఏడాది తల్లిదండ్రుల సహకారంతో విద్యార్థుల కృషి ఉపాధ్యాయుల మార్గదర్శకం వల్లే ఈ వేడుకను మరింత ప్రత్యేకంగా చేపడుతున్నామన్నారు. సిల్వర్‌ఓక్స్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. వెల్కమ్ సాంగ్ చిన్నారి గోపికలు, దమరుక నాదం, నారిశక్తి, ఆపరేషన్ సింధూర్ వంటి నృత్య నాట్య ప్రదర్శనలు విశేషంగా ప్రేక్షకులను కనువిందు చేశారు. అనంతరం 2025లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శిరీష, ప్రైమరీ ఇన్చార్జి బి.లావణ్య, జి.మంజుల దేవి, పబ్లిక్ రిలేషన్ మేనేజర్ కే.హరికృష్ణ, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.








## రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం చేయండి : ఎమ్మెల్యే గురజాల



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నగరంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ అభివృద్ధి పనుల్లో భాగంగా నిర్మిస్తున్న ప్రహరీ నిర్మాణాల పనులు వేగంగా, నాణ్యతగా చేపట్టాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. శనివారం ఎమ్మెల్యే పలమనేరు రోడ్డులో దర్గా సర్కిల్ వద్ద, కన్నన్ జూనియర్ కళాశాల వద్ద జరుగుతున్న ప్రహరీ నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల్లో వేగం పెంచాలని, నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా మట్టి, ఇతర నిర్మాణ వస్తువులను లోపల వైపు వేసుకోవాలన్నారు. అనంతరం రోడ్డు విస్తరణలో భాగంగా జరుగుతున్న ఆక్రమణల తొలగింపు పనులను పరిశీలించారు. దర్గా సర్కిల్ నుండి ఇరువారం వరకు రోడ్డు పనులను పరిశీలించి చేపట్టాల్సిన పనులపై అధికారులకు మార్గ నిర్దేశం చేశారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, తెదేపా నగర అధ్యక్షుడు నరేష్, నాయకులు లోకేష్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, అశోక్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## తాతయ్య గుంట గంగమ్మ అమ్మవారిని దర్శించుకున్న కందాటి సురేష్ రెడ్డి



**తిరుపతి, మేజర్‌న్యూస్:** మాజీ మున్సిపల్ చైర్మన్ స్వర్గీయ కర్నాటి శంకర్ రెడ్డి సోదరుడు టిడిపి నేత కందాటి సురేష్ రెడ్డి, టిడిపి మాజీ నగర అధ్యక్షులు జెడ్డు విజయ్ కుమార్, ఎంఆర్ పల్లి టిడిపి నేత ఎన్ రామచంద్రారెడ్డి, గంగులయ్య లు శనివారం శ్రీ తాతయ్యగుంట గంగమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. సురేష్ రెడ్డి తమ అనుచరులతో ఆలయం వద్దకు చేరుకోగానే చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్ స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి ఆశీస్సులు తిరుపతి నియోజకవర్గ ప్రజలందరికీ సుభిక్షంగా మెండుగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**– బిసిఎన్ విద్యాసంస్థల చైర్మన్ డా. బిసి నాగరాజ్.**



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో కుప్పం నియోజకవర్గంలోని కుప్పం, గుడుపల్లె, శాంతిపురం, రామకుప్పం మండలాలతో పాటు వికోట, పలమనేరులోని ఇంటర్మీడియట్ కళాశాలలో సెకండ్ ఇయర్, పాలిటెక్నిక్ కళాశాలలో చివరి సంవత్సరం చదువుచున్న విద్యార్థులకు స్పోర్ట్స్ మీట్ ( ఐజిఎన్ ఐ టి ఓ -2025) ను డిసెంబర్ 4 వ తేదినుండి 6 వ తేదీ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిసిఎన్ విద్యాసంస్థల అధినేత డా.బి.సి నాగరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందింపజేసి ఆరోగ్యాన్నిస్తాయని అన్నారు. గెలుపోటములు రెండు సమానంగా స్వీకరించాలని విద్యార్థులకు సూచించారు. యువత క్రీడల్లో రాణిస్తే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రతి ఈవెంట్ లోను విన్నర్స్ కు ప్రైజ్ మనీగా రూపాయలు 15,000 మరియు రన్నర్స్ కు ప్రైజ్ మనీగా రూపాయలు 7,000 లు బహుకరించారు. క్రికెట్‌లో డా .వైసి. జేమ్స్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ విద్యార్థులు, ఎం ఎఫ్ సి గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ పై విజయమా సాధించారు.క్రికెట్ లో విన్నర్స్ కు ప్రైజ్ మనీగా రూపాయలు 25,000 , రన్నర్స్ కు ప్రైజ్ మనీగా రూపాయలు 10,000 లు బహుకరించారు. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు మరియు అధ్యాపకులకు కళాశాల చైర్మన్ బి.సి నాగరాజ్, వైస్-చైర్మన్ డా ఎన్. సునీల్ రాజ్, సెక్రటరీ ఎన్. సాగర్ రాజ్, ప్రిన్సిపాల్ డా ఎస్. సుధాకర బాబు గ, వైస్-ప్రిన్సిపాల్ డా ఎస్. బాస్కరన్, ప్రొగ్రామ్మె కో-ఆర్డినేటర్ డా.సి.జీ. శరవణ, ఫిజికల్ డైరెక్టర్ సతీష్, ట్రోఫీలు, సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమములో వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మార్చి 16 నుంచి ఓపెన్ స్కూల్ పరీక్షలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఓపెన్ స్కూల్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు వచ్చే ఏడాది మార్చి 16వ తేదీ నుంచి 28వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు డీఈఓ కేవీఎన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు విద్యాశాఖ నుంచి పరీక్షల షెడ్యూలు శనివారం విడుదలైందని తెలియజేశారు. పరీక్షలకు హాజరు కానున్న అభ్యర్థులు ఈనెల 10వ తేదీ లోపు పరీక్ష ఫీజులు చెల్లించాలని సూచించారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఏప్రిల్ 11 నుంచి 18వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## మెరుగైన వైద్యం అందించండి : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

**వాకాడు మేజర్ న్యూస్ :** మండలప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బాలకృష్ణ నాయక్ వైద్య అధికారులకు సూచించారు. శనివారం మండల పరిధిలోని బాలిరెడ్డిపాలెం గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు, రికార్డులను పరిశీలించారు, ఆసుపత్రిని క్షుణ్ణంగా పరిశీలించి శిథిలావస్థలో ఉన్న ఆసుపత్రి భవనాలను త్వరలో కొత్త ఆసుపత్రిని నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు, బాలి రెడ్డిపాలెం ఆసుపత్రిలోనే కాన్పులు చేయాలని డిఎంహెచ్ఓ ఆదేశాలు జారీ చేశారు, ప్రజలకు అందుబాటులో నర్సులు వైద్య సిబ్బంది ఉండాలని సూచించారు. ఆయన వెంట డాక్టర్ తులసీదాస్, సీనియర్ ఫార్మసీ అధికారి కృష్ణ, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.





# ప్రజా సమస్యలను పరిష్కరించడమే తమ లక్ష్యం...

**– రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ సుగుణమ్మ**

**తిరుపతి, మేజర్‌న్యూస్ :** ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రజాదర్బార్ యొక్క లక్ష్యం అని తిరుపతి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ తెలిపారు. శనివారం మాజీ ఎమ్మెల్యే స్వగృహం వద్ద సుగుణమ్మ ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. తిరుపతి నియోజకవర్గంలోని పలు డివిజన్లకు చెందిన ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో సుగుణమ్మకు అందజేశారు. మొత్తం 51 అర్జీలు వచ్చాయని, ఇంటి స్థలాలకోసం, పెన్షన్‌ల కోసం, ఇంటి స్థలాల కోసం, రేషన్ కార్డుల కొరకు, విద్యుత్ స్తంభం తొలగించడం వంటి వాటితో పాటు మరికొన్ని సమస్యలు అర్జీల రూపంలో వచ్చాయని తెలిపారు. అనంతరం మీడియాతో సుగుణమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రజా దర్బార్ కార్యక్రమానికి విశేష స్పందన వస్తుందని, తమ కూడా ప్రతివారం తమ స్వగృహం వద్ద నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కు ప్రజలు విశేష సంఖ్యలో పాల్గొని సమస్యలను విన్నవిస్తున్నారని చెప్పారు. సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు పురమాయించి వెంటనే పరిష్కారం అయ్యేలా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో కూటమి ప్రభుత్వంలో తిరుపతి నియోజకవర్గ అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, పార్టీలకతీతంగా అర్హులైన వారందరికీ పెన్షన్లు, రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఇప్పటికే 90% పథకాలు అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వాన్ని దేనిని తెలిపారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పుష్పావతి యాదవ్, రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ కరాటే చంద్ర, టిడిపి నగర అధ్యక్షులు వట్టికుంట చిన్నబాబు, టిడిపి నగర మహిళా అధ్యక్షురాలు బ్యాంకు శాంతమ్మ, టిడిపి రాష్ట్ర బీసీ నేత బిజె కృష్ణ యాదవ్, టిడిపి తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి మునిశేఖర్ రాయల్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కంకణాల రజనీకాంత్ నాయుడు,కంకణాల రజనీకాంత నాయుడు, రాజారం, సుబ్రహ్మణ్యం హేమావతి, సూర్య కుమారి, నాగరాజు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకెళ్లడమే అంబేద్కర్‌కు నిజమైన నివాళి

**చిత్తూరుక్రైమ్, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా చిత్తూరు పి.వి.కె.యన్. ప్రభుత్వ కళాశాలలో శనివారం ఘనంగా కార్యక్రమం జరిగింది. కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డా. ఎస్. శరవణ, బి.ఏ. విభాగాధిపతి గోపినాయక్ కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ముఖ్యఅతిథిలుగా గోపినాయక్ మాట్లాడుతూ అంబేద్కర్ ఒక వర్గానికే చెందిన నేత కాదని, యావత్ భారతదేశానికి సంపద అని పేర్కొన్నారు. అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



చిత్తూరు క్రైమ్



కుప్పం,

### కుప్పం అంబేద్కర్ వర్ధంతి

**కుప్పం, మేజర్‌న్యూస్:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పట్టణంలో ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ ఆవరణం లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ యువత రాజ్యాంగ నిర్మాతను ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఉపయోగ పడే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం, పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, టీటీడీ బోర్డు మెంబర్ వైద్యం శాంతారాం, కడ సభ్యులు రాజ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్, కౌన్సిలర్లు దాము, సోము శేఖర్, నియోజకవర్గ యువత అధ్యక్షుడు ప్రశాంత్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ రూపశిల్పి అంబేద్కర్ : డీఈఓ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్ కుమార్ అన్నారు. శనివారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. భారత ప్రజాస్వామ్యానికి శాశ్వత దిశానిర్దేశం చేసిన మహనీయులని, ఆయన ఆలోచనలు నేటికీ అన్ని రంగాలకు మార్గదర్శకమవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ఐటీ సెల్ అధికారి ధనుంజయ నాయుడు, అకడమిక్ మానిటరింగ్ అధికారి డా.చంద్రశేఖర్ నాయుడు, సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు డా.సుధాకర్, మీనాక్షి, సారథి, పుష్ప, భువనేశ్వరి, విద్యాశాఖ, సమగ్ర శిక్ష కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.







### అంబేద్కర్ కు విద్యార్థి సంఘాలు నివాళి

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పలువురు విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొని ఘన నివాళులర్పించారు. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఎస్వీ యూనివర్సిటీ ప్రధాన ద్వారం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి శనివారం ఏపీ స్టూడెంట్స్ జేఏసీ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి శ్రీధర్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పిస్తూ పూలమాలతో స్మరించుకున్నారు. ఏపీ బీసీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పర్చూరు నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్వియూ శాఖ అధ్యక్షులు హుస్సేన్ భాషా, ఉపాధ్యక్షులు ప్రకాష్ , కార్యదర్శి మహేంద్ర, రాయలసీమ స్టూడెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జ్యోతి ప్రకాష్, యూనివర్సిటీ జేఏసీ కమిటీ సభ్యులు, వినయ్, శివ, హేమంత్, ఖాదర్, మునుస్వామి పాల్గొన్నారు.





### అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అడుగుజాడల్లో న్యాయ విద్యార్థులు నడవాలని అంబేద్కర్ గ్లోబల్ లా కళాశాల చైర్మన్ డాక్టర్ తిప్పారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం కళాశాలలో జరిగిన అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. డా.అంబేద్కర్ సమానత్వం, సామాజిక న్యాయం జాతి నిర్మాణంపై అద్భుత దృక్పదాన్ని ప్రతిపాదించారు. విద్య విలువలు, సమాజానికి కట్టుబాటు మరియు రాజ్యాంగ విలువలను అనుసరించాల్సిన అవసరాన్ని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ లా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, పాల్గొని సమానత్వం ఐక్యతను నిలబెట్టాలని ప్రమాణం చేశారు.

## శ్రీ శనీశ్వర స్వామికి అభిషేకం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో శనివారంఆలయం ప్రాంగణం శ్రీ శనీశ్వర స్వామికి అర్చకులచే ప్రత్యేక పూజలు, తైలాభిషేకం, హారతులు, ధూప దీప నైవేద్యంలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## హెల్మెట్ దరించి మీ ప్రాణాలను కాపాడు కోండి



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట సర్కిల్ పరిధిలోని తడ, శ్రీ హరి కోట ప్రాంతాల ప్రజలకు సూళ్లూరుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ యం. మురళిక్రిష్ణ, సబ్ ఇన్స్పెక్టర్ బ్రహ్మ నాయుడు, ఆధుర్యంలో ఒక బృహత్తరమైన నో హెల్మెట్..నో పెట్రోల్ అనే కార్యక్రమానికి శనివారం శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా పట్టణ, రహదారి సమీపంలో ఉన్న పెట్రోల్ బంక్‌ల యాజమాన్యాలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన వాహనదారులు తమ ప్రాణాలను కాపాడు కోవాలి అంటే నూటికి నూరు శాతం హెల్మెట్ దరించి మీ యొక్క ప్రాణాలను కాపాడుకోవాలని అన్నారు. హెల్మెట్ దరించి పోతున్న సమయంలో ఏదైన ప్రమాదం జరిగినపుడు మీ తలకి హెల్మెట్ అనే రక్షణ కవచం అనేది ఉంటే మీ తలభాగం ప్రమాదం నుంచి కాపాడుతుందని అన్నారు.

## బ్యాంక్ మేనేజర్లతో సీఐ మురళీకృష్ణ సమావేశం



**తడ, మేజర్‌న్యూస్:** ఇటీవల కాలంలో డిజిటల్ అరెస్టులు, పెద్ద ఎత్తున డబ్బు నష్టాలు జరుగుతున్నందున, ఈ విషయంలో తీసుకోవాల్సిన చర్యలను చర్చించడానికి తడ లో ఉన్న బ్యాంకు మేనేజర్లతో సూళ్లూరుపేట సిఐ మురళీకృష్ణ శనివారం సమావేశం తడ మండలంలో ఉన్న అన్ని శాఖల బ్యాంకు మేనేజర్లతో సమావేశం నిర్వహించారు. అలానే దీనికి సంబంధించి ప్రజలలో అవగాహన కోసం, పోలీస్ మరియు బ్యాంకర్స్ తో వచ్చే వారం ఒక ర్యాలీ ప్లాన్ చేయనున్నట్లు సీఐ బ్యాంక్ మేనేజర్లకు తెలిపారు. ఈ ర్యాలీలో ప్రతి ఒక్క మేనేజర్లు సిబ్బంది పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు.

## ఏడు గంగమ్మలు జాతరకు ఎమ్మెల్యే బొజ్జలకి ఆహ్వానం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తి ఏడు గంగమ్మలు జాతర సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని పెండ్లి మండపం గంగమ్మ కమిటీ అధ్యక్షులు కాసరం రమేష్ . సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి జాతరకు ఆహ్వానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో కోరా రాజేష్, జజాల మురళి, బాబు నాయుడు, బద్రి, శరవణ, తుమ్మ బాల, తదితరులు పాల్గొనడం జరిగింది.

## వన వేణుగోపాల స్వామికి ప్రత్యేక పూజలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవర గుడిపల్లి–ఆడారెడ్డిపల్లి సమీపంలో వెలసి ఉన్న వన వేణుగోపాలస్వామికి శనివారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకం పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. కార్యనిర్వహక్కులు శివకుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయ స్వామిని భక్తులు దర్శించుకున్నారు. కార్యనిర్వహకులు శివకుమార్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## బర్డ్ ట్రస్ట్ కు రూ.10 లక్షల విరాళం



**తిరుమల, మేజర్‌న్యూస్:** హైదరాబాద్‌కు చెందిన ఏబీఆర్ కేఫ్ అండ్ బేకర్స్ సంస్థ ప్రతినిధులు బాబు రావు అనుముల, శశాంక్ అనుముల భక్తులు శనివారం బర్డ్ ట్రస్ట్‌కు రూ.10 లక్షల విరాళం అందించారు. ఈ మేరకు దాతలు హైదరాబాద్ లోని టిటిడి ఛైర్మన్ కార్యాలయంలో ఛైర్మన్ బీఆర్ నాయుడు కు చెక్ ను అందించారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు నన్నపనేని సదాశివరావు పాల్గొన్నారు.

## పంచాయతీ విభజనకు ఓకే



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని బొమ్మిపల్లి పంచాయతీని విభజించి నూతనంగా దేవలంపేట పంచాయతీగా ఏర్పడడానికి ప్రజల నుండి మద్దతు లభించినట్లు పంచాయతీ కార్యదర్శి రాము తెలిపారు. శనివారం బొమ్మేపల్లి పంచాయతీ విభజనపై గ్రామసభ ఉప సర్పంచ్ బాలకృష్ణ నాయుడు అధ్యక్షతన జరిగింది. గ్రామ పంచాయతీ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన పరిపాలన, పారదర్శకత, సేవల వేగవంతమైన అందుబాటు లక్ష్యంగా గ్రామస్తుల సమక్షంలో ముఖ్య అంశాలను చర్చించారు. బొమ్మేపల్లి పంచాయతీ విభజనపై పంచాయతీ ప్రజలు తమ అభిప్రాయాలు వ్యక్తపరిచి, ఎక్కువమంది విభజన నిర్ణయాన్ని ఆమోదిస్తూ సంపూర్ణ మద్దతు తెలిపినట్లు అధికారులు తెలిపారు. గడచిన కొన్ని సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఈ సమస్యపై అత్యంత ప్రధానమైన సమస్యగా భావించి గ్రామసభలోతీర్మానం చేశారు. అనంతరం రెండు పంచాయతీలుగా విభజనకు ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. ఎక్కువమంది విభజన పట్ల మొగ్గ చూపినట్లు అధికారులు తెలిపారు. బొమ్మేపల్లి పంచాయతీ నుండి దేవలంపేట పంచాయతీగా ఏర్పాటుకు పంచాయతీ కార్యదర్శులు జిల్లా ఉన్నత స్థాయి అధికారులకు నివేదికలు పంపినట్లు పంచాయతీ కార్యదర్శులు తెలిపారు. సి ఎస్ డబ్ల్యూ ఎస్, డిప్యూటీ ఎంపీడీవో, దేవర గుడిపల్లి, పచ్చికాపలం, గంటవారిపల్లి పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# దివ్యాంగులలో సైతం అత్యంత ప్రతిభావంతులు : ఎమ్మెల్యే ఆరణి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** శారీరకంగా మానసికంగా అంగవైకల్యం ఉన్న దివ్యాంగులు కూడా సైతం జీవన పోరాటంలో అత్యుత్తమ ప్రతిభ కలిగిన వారిగా ఎదుగుతున్నారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. రాస్ సేవ నిలయంలో శనివారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాస్ అనేక సేవా వినూత్న కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులలో సైతం ప్రత్యేక ప్రతిభా దాగి ఉందని, నిరాశ, నిస్పృహ పోకుండా తనకు వచ్చిన ప్రతి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా రాస్ సంస్థ వికలాంగులకు గత 40 సంవత్సరాలుగా నిస్వార్ధంగా సేవలు అందిస్తుందని అభినందించారు. చిరంజీవి, రాజ, వర్షిత్, మానసిక దివ్యాంగులు అద్భుత ప్రతిభతో పుట్టినరోజు సంవత్సరం తెలియజేస్తూ ఒక్క క్షణం వివిధలోనే ఆ వారాన్ని చెప్పడం గొప్ప విషయమని ప్రశంసించారు. రాస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ వెంకటరత్నం మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగులకు ప్రత్యేక సదుపాయాలు, వసతులు కల్పించిందని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లల్లో ఉన్న నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహించాలన్నారు. దివ్యాంగులకు రాస్ సంస్థ 20 సంవత్సరాలు సేవలను గుర్తించి జాతీయస్థాయిలో అవార్డును ప్రధానం చేసిందని తెలియజేశారు. ఈ సందర్భంగా మానసిక వికలాంగులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం దివ్యాంగులకు వీల్ చైర్స్, చేతి కర్రలు, వినికిడి యంత్రాలు, దుప్పట్లు, చంక కర్రలు పంపిణీ చేశారు. అలాగే పిల్లలకు బహుమతులు అందజేశారు. ఇందులో సుమారు 250 మంది దివ్యాంగులు వారి తల్లిదండ్రులు ప్రత్యేక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ అదనపు సెక్రటరీ శివయ్య, రాస్ డైరెక్టర్ నాగ రాజు, జనసేన నగర అధ్యక్షుడు రాజారెడ్డి, నాయకులు మాధవరావు, మాధవయ్య, నందిని, బాలాజీ రెడ్డి, రవి, నాగేశ్వర్, పాల్గొన్నారు.

# బడుగుల ఆశాజ్యోతి డా బిఆర్ అంబేద్కర్

**– టిడిపి నేత కందాటి సురేష్ రెడ్డి**



తిరుపతి..



తిరుపతిరూరల్..



శ్రీకాళహస్తి



తిరుపతి రెవెన్యూ



తడ



పెనుమూరులో

**తిరుపతి, మేజర్‌న్యూస్ :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత కందాటి సురేష్ రెడ్డి చెప్పారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం బస్టాండ్ సర్కిల్లోని అంబేద్కర్ విగ్రహానికి కందాటి సురేష్ రెడ్డితో పాటు టిడిపి నగరం మాజీ అధ్యక్షులు జెడబ్ల్యు విజయ్ కుమార్, ఎంఆర్‌పల్లి ఎన్ రామచంద్రారెడ్డి, జయ చంద్ర, మధు యాదవ్ లు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సుబ్బరాయలు నాయుడు, ఎస్సీ సెల్ నేత గంగులయ్య పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం

**తిరుపతి రూరల్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమైనవని, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి తరతరాలకు ఆదర్శమని నాయకులు కొనియాడారు. శనివారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా తిరుపతి రూరల్‌లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రూరల్ మండలం సర్పంచులు చెరుకుల జనార్ధన్ యాదవ్, చెందిలి వెంకటరమణ, ముసుకు కోటేశ్వరరావు, లక్ష్మీ శివ, జానకి రామచంద్రయ్య, పిపాసి, లక్ష్మీరాజా, నాయకులు శ్రీరాములు ,కిరణ్ ఎంపీటీసీ జైకర్ పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు వైకాపా నివాళి 06సీటీఆర్02

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఏపీ ఎస్ఆర్టీసీ సర్కిల్‌లో వైయస్సార్సీపి పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో దళిత నాయకులు గుమ్మడి బాలకృష్ణయ్య, పసల కృష్ణయ్య, కాయ్యూరి ఈశ్వర, చుక్కల కిరణ్, రంగయ్య, కాయ్యూరి శివ, నారాయణ, అంకయ్య, వెంకటయ్య, చుక్కల మహేష్, దేవా, పట్టణ ప్రముఖులు షేక్ సిరాజ్ బాషా, పటాన్ ఫరీద్, కంట ఉదయ్ కుమార్, బాల్ శెట్టి చంద్రశేఖర్, జుమేష, ఫజల్, మధు రెడ్డి, కొల్లూరు హరినాథ్ నాయుడు, మల్లెంబాకం మునికృష్ణారెడ్డి, బాల పాల్గొన్నారు.

### అంబేద్కర్‌కు ఘన నివాళులు

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** డాక్టర్ బి.ఆర్. అంబెడ్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. శనివారం అఖిల భారతీయ యాదవ మహా సభ రాష్ట్ర అధ్యక్షులు శంకర్ ఆధ్వర్యంలో తిరుపతి యూనివర్సిటీ వద్ద ఉన్న అంబెడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈసందర్భంగా శంకర్ యాదవ్ మాట్లాడుతూ భారతదేశంలోని అట్టడుగు వర్గాల ప్రజల అభ్యున్నతి, అభివృద్ధి కోసం బిఆర్ అంబేద్కర్ ఎంతో కృషి చేశారని చెప్పారు. ఈ నేపథ్యంలో అంబేద్కర్ ఆశయ సాధన దిశగా ప్రతి ఒక్కరు పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శ అశోక్ సామ్రాట్ యాదవ్, రమేష్, మధు, హరి, చిట్టి యాదవ్, శ్రీధర్ పాల్గొన్నారు.

### తడలో అంబేద్కర్‌కు నివాళులు

**తడ, మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శనివారం తడ ఎంపీడీవో కార్యాలయం నందు మండల అధ్యక్షుడు కెలవి రఘు రెడ్డి, ఎంపీడీవో శేఖర్ నాయక్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీడీవో మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీఓ, పంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ పథకం సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

### పెనుమూరులో అంబేద్కర్‌కు నివాళులు

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను పెనుమూరులో శనివారం వైకాపా నాయకుడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కామసాని విజయ్ కుమార్ రెడ్డి, వైకాపా జిల్లా కార్యవర్గ సభ్యుడు మోహన్ అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ మురళి, వైస్ ఎంపీపీ కోదండన్, రిటైర్డ్ ఆర్మీ ముని కృష్ణారెడ్డి, విశ్వనాథం, దూది రవి , రూపేష్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మోహన్ శెట్టి, దేవేంద్రారెడ్డి ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### సూళ్లూరుపేట రూరల్‌లో..

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** పట్టణ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాల అధికారులు. పురపాలక సంఘం కమిషనర్ కె. చిన్నయ్య, మండల రెవిన్యూ అధికారి పెల్లూరు గోపినాథ్‌రెడ్డి, మండల పరిషత్ అధికారి మరళీ క్రిష్ణ, హౌ సింగ్, పోలీస్ స్టేషన్లోతో పాటు అన్ని శాఖల ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత భారతరత్న, దళితుల ముద్దు బిడ్డ అంబేద్కర్ వర్ధంతి ని పురస్కంచుకొని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



# కంగుందిని పర్యాటక కేంద్రంగా అన్ని విధాల అభివృద్ధి చేస్తాం

**తదేకం పౌండేషన్ సేవలు అభినందమినయం**

**కుప్పం ఓ దివ్యమైన ప్రాంతం**

**ఘనంగా బౌల్డరింగ్ కర్టెన్ రైజర్ పేస్ట్**

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**





**కుప్పం, మేజర్‌న్యూస్:** ఎంతో మహెూన్నతమైన చరిత్ర కలిగిన కంగుంది గురించి ప్రపంచానికి తెలిసేవిధంగా చేస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్లశ్రీకాంత్‌లు అన్నారు. కంగుందిలో నిర్వహించిన బౌల్డరింగ్ కర్టెన్ రైజర్ పేస్ట్‌కు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, పి.ఎస్ మునిరత్నం, పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, టీటీడీ బోర్డు మెంబర్ వైద్యం శాంతారాం,ఏపీ విద్యా సంక్షేమ, మౌలిక వసతుల కార్పొరేషన్ కార్యనిర్వహణ కార్యదర్శి ఎస్. రాజ్ శేఖర్‌లు హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ కంగుందిని అభివృద్ధి చేయడానికి తదేకం ఫౌండేషన్ ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. తదేకం ఫౌండేషన్ వారు కంగుందుకి వచ్చి ఇక్కడ అనేక మార్పులు తెచ్చి దాదాపు రూ.60 నుంచి 70 లక్షల వరకు ఖర్చు చేయడమే కాక స్థానికంగా ఉన్న యువతకు బోల్డ్‌రింగ్‌పై ప్రత్యక శిక్షణను కూడా ఇచ్చారని తెలిపారు. కంగుంది గ్రామంలోని పర్యాటకులను ఆకర్షించే విధంగా హెూమ్‌స్టే పాలసీని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచనలతో శ్రీకారం చుడతామన్నారు. కుప్పం అనేది ఒక దివ్యమైన ప్రాంతమని.. ఇక్కడ ఏదో శక్తి ఉందన్నారు. ఈ హెూమ్ స్టే పాలసీని కుప్పం నుండే ప్రారంభించడం ఆనందంగా ఉంది. పి.ఎస్ మునిరత్నం మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చొరవతో కంగుందని మరింత అభివృద్ధి చేస్తామని, ఈ ప్రాంతం దాదాపు 5వేల సంవత్సరాల క్రితమే చరిత్రలో ఉందన్నారు. అనంతరం కంగుంది చరిత్ర పుస్తకమును, బోల్డ్ రింగ్ బ్రోచర్లను, టీ షర్టులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ దివాకర్, సర్పంచ్ దనశేఖర్, నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తుడా పరిధిలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వండి

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ పరిధిలో అబివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. తుడా కార్యాలయంలో శనివారం నిర్వహించిన తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ రెండవ బోర్డు సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటే శ్వర్, చైర్మన్ తుడా చైర్మన్ సి.దివాకర్ రెడ్డి, ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ ఉపాధ్య



క్షులు ఎన్.మౌర్య, ఏంఏఅండ్‌యుడి ఓఎస్‌డి వెంకటసుబ్బయ్య, ఆర్‌డి శ్రీనివాసులు పాల్గొని అజెండాలోని పలు అభివృద్ధి పనులపై చర్చించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ పరిధిలో అబివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. ఈ బోర్డు సమావే శంలో శెట్టిపల్లి టౌన్షిప్ ఏర్పాటు చేయనున్న ప్రాంతం చదును, శుభ్రం చేసేందుకు టెండర్ పిలవాలని, పెరుమాళ్ళపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఏడు గ్రామాలకు గ్యాస్‌ఆధారిత స్మశాన వాటిక, కర్మ క్రియల షెడ్డు, మరుగుదొడ్లు ఏర్పాటు చేసేందుకు ఆమోదం తెలపడం జరిగింది. ఉప్పరపల్లి నుండి మహిళా విశ్వవిద్యాల యం వరకు నాలుగు లైన్ల రోడ్డుకు మాస్టర్ ప్లాన్ రోడ్డు నిర్మాణానికి ఆమోదం తెలిపారు. రేణిగుంట మండలం సూరప్ప కసం వద్ద తుడా పరిధిలో ఏర్పాటు చేసిన పద్మావతినగర్ లే అవుట్‌లో మౌళిక వసతుల కల్పనకు ఆమోదం తెలిపారు. తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ తుడా పరిధిలో ఉన్న అన్ని గ్రామా లలో మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. ఇంచార్జీ జాయింట్ కలెక్టర్, తుడా ఉపాధ్యక్షురాలు మాట్లాడుతూ తుడా నిధులు దుర్వినియోగం కాకుండా అన్ని అభివృద్ధి పనులు వేగంగా పూర్తయ్యేలా అధికారులు అందరూ కృషి చేయాలన్నారు. ఈ బోర్డు సమావేశంలో తుడా సెక్రటరి శ్రీకాంత్, సూపరింటెండెంట్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, ఈఈ రవీంద్ర, సిపిఓ దేవికుమారి పాల్గొన్నారు.

# పాట్నాలో టీటీడీ ఆలయం నిర్మాణానికి
# బీహార్ ప్రభుత్వం అంగీకారం

**10.11 ఎకరాల భూమి కేటాయింపు**

**అభినందించిన ఏపీ సీఎం, మంత్రి లోకేశ్, టీటీడీ చైర్మన్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** బీహార్ రాష్ట్ర రాజధాని పాట్నాలో టీటీడీ ఆలయం నిర్మిం చేందుకు బీహార్ ప్రభుత్వం అంగీకరించ డంపై టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. పాట్నాలోని మోకామా ఖాస్ ప్రాంతంలో 10.11ఎకరాల స్థలాన్ని కేటా యిస్తూ బీహార్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి ప్రతయ అమృత్ ఈ మేరకు టిటిడి చైర్మన్ బీఆర్.నాయుడుకు లేఖ రాశారు. సదరు స్థలంలో టిటిడి ఆలయాన్ని నిర్మించేం దుకు అక్కడి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలి పింది. పాట్నాలో టిటిడి ఆలయ నిర్మాణానికి భూమి కేటాయించడంపై ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర హెచ్‌ఆర్డీ మంత్రి నారా లోకేష్ అభినందించిందినట్లు చైర్మన్ తెలిపారు. సదరు భూమిని 99 సంవ త్సరాల పాటు రూ.1 టోకెన్ లీజ్ రెంట్‌తో ఇవ్వాలని బీహార్ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిం చింది. బీహార్ ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకుని టిటిడి ఆల యాన్ని నిర్మిస్తామని టిటిడి ఛైర్మెన్ తెలిపారు. ఈ మహత్తరమైన నిర్ణయంతో బీహార్ రాష్ట్రంలో టిటిడి ధార్మిక కార్యక్రమాలు చేపట్టేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. ఎంవోయూ చేసుకునేందుకు బీహార్ రాష్ట్ర పర్యాటకశాఖ అభివృద్ధి కార్పోరేషన్ డైరెక్టర్ ను అధికారికంగా నియమించిందుకు కృతజ్ఞతలు తెలిపారు. బీహార్ రాష్ట్ర పర్యా టక శాఖ అభివృద్ధి కార్పోరేషన్ డైరెక్టర్‌తో టిటిడి ప్రతినిధులు త్వరలో సంప్రదింపులు చేసి, టిటిడి ఆలయ నిర్మాణానికి సంబంధిం చిన అవసరమైన అన్ని చర్యలు చేపడుతామ న్నారు. బీహార్ ప్రభుత్వ సహకారంకి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# డాక్టర్ అంబేద్కర్ సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమైనవని : కలెక్టర్

**సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి తరతరాలకు ఆదర్శం: కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** డాక్టర్ అంబేద్కర్ సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమైనవని, సమా నత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి తరతరా లకు ఆదర్శమని కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శనివారం ఉదయం భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సంద ర్భంగా తిరుపతి ఆర్టీసీ బస్ స్టాండ్ సర్కిల్ వద్ద వారి విగ్రహానికి తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, తిరుపతి శాసన సభ్యులు ఆరని శ్రీనివాసులు, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్‌సి.మునికృష్ణ, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, మాజీ మంత్రి వర్యులు పరసారత్న, జిల్లా



సాంఘిక సంక్షేమ సాధికార అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కుమారి, మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, పలు సంఘాల నాయకులు పాల్గొని పూల మాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీ యమైనవని, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరా టం ప్రతి తరం తరతరాలకు ఆదర్శమ న్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఆయన నిర్దేశించిన ఆలోచనల ను ఎప్పటికీ పాటిస్తూనే ఉంటామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆయనను తరతరాలు స్మరించుకుంటూ, ఆయన చూపిన మార్గంలో దేశాన్ని ముందుకు నడిపించాలని పిలుపునిచ్చారు. అలాగే, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు తమ జీవితాల్లో అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయ కులు పాల్గొన్నారు.

# నవ సమాజానికి మార్గదర్శకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** సామాజిక సేవ, నవ సమాజానికి మార్గదర్శకులు డాక్టర్‌బి.ఆర్.అంబేద్కర్ అని రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ కొనియాడారు. శనివారం కచ్చెప్పి ఆడిటోరియంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి పరసా రత్నం అధ్యక్షతన వహించారు. డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాదని సమానత్వం న్యాయం విద్య అవకాశాల కోసం జీవించిన మహనీయుడిని పేర్కొన్నారు ఆయన చూపిన మార్గం నేటి భారతీయుల జీవితాలకు ఆదర్శం ప్రేరణ అని చెప్పారు. అంబేద్కర్ దళిత బలహీన వర్గాల కోసం చేసిన కృషిని వివరించారు. సమాజంలో వివక్షతను వర్గ విభేదాలను తొలగించడానికి ఆయన జీవితాంతం పోరాడిన విధానం దేశమంతా గర్వించదగిన విషయమని పేర్కొ న్నారు. సమాజంలో సమాన అవకాశాలు అందేలా చేయడం దళిత పేద బలహీన వర్గాల హక్కులను రక్షించడం ఆచరణ లోకి తీసుకోవడం మనందరి బాధ్యత అని డాక్టర్ పసుపు లేటి హరిప్రసాద్ తెలిపారు ఈ కార్య క్రమంలో జిల్లా ఎస్పీ నంబ్బరాయుడు



అడిషనల్ ఎస్పీ రవి మనోహర్ ఆచారి, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ మాజీ ఎమ్మెల్యే గాంధీ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కుమార్ పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116



## నగరి, నింద్రా, విజయపురం మండలాలను తిరుపతి జిల్లాలో కలపాలి

**నగరి, మేజర్‌న్యూస్:** నగరిలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో నాయకులు డిమాండ్ నగరిలో ఉన్న రాజకీయ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశాన్ని ప్రధానంగా నగరి నియోజకవర్గాన్ని రెండుగా విభజించి పుత్తూరు వడమాలపేట మండలాలను తిరుపతి జిల్లాలో నగరి విజయపురం మండలాలను చిత్తూరు జిల్లాలో కలపడం జరిగింది. అప్పుడే ప్రజలు వ్యతిరేకించినప్పటికీ అలానే కొనసాగించారు కానీ నగరి నింద్ర విజయపురాన్ని తిరుపతి జిల్లాలో కలుపుతామని ప్రతిపక్ష నాయకులు ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బహిరంగ సభలో ప్రకటించడం జరిగింది. ఆ తర్వాత మంత్రుల సబ్ కమిటీ కూడా నగరిని నియోజకవర్గాన్ని పూర్తిగా తిరుపతి జిల్లా కలుపుతారని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది కానీ తిరుపతి జిల్లాల కలపడం లేదని పత్రికలో రావడానికి చూసి మూడు మండలాల ప్రజలు ఆవేదన చెందారూ అన్ని విధాలుగావిద్యా వైద్య ఆరోగ్యపరంగా రవాణ సౌకర్యం పరంగా తిరుపతి జిల్లా ఈ మూడు మండలాలనూ తిరుపతిలో జిల్లాలో కలపాలని అంతవరకు భవిష్యత్తు కార్యక్రమాన్ని రూపొందించుకుంటామని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.సోమవారం ఓం శక్తి గుడి నుంచి ర్యాలీగా ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం ఇవ్వాలని తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోదండయ్య బాబు మదన కుమార్ నిజాం వేలన్ సోము సుబ్రహ్మణ్యం భాష మనీ రాజవేలు వీరయ్య అమీదు రవి అహ్మదా గోపి మునిరత్నం ముజీబ్ సురేషు బాబు ముత్తు రాజు కోటి వీరితోపాటు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్‌కు కాంగ్రెస్ నేతల ఘన నివాళులు

**అంబెడ్కర్ ఆశయసాధన కోసం పనిచేద్దాం**

**– కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు పిలుపు**



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్. అంబెడ్కర్ 69వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. శనివారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శి చిత్తూరు శివశంకర్ ఆధ్వర్యంలో తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అంబెడ్కర్ విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అంబెడ్కర్ ఆశయాలు సాధిద్దాం అంటు నినాదాలు చేశారు. ఈసందర్భంగా తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టి బాబు మాట్లాడుతూ భారతదేశంలోని అట్టడుగు వర్గాల ప్రజల అభ్యున్నతి, అభివృద్ధి కోసం బిఆర్ అంబెడ్కర్ ఎంతో కృషి చేశారని చెప్పారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి ఎంతో విలువలతో కూడిన పటిష్టమైన రాజ్యాంగాన్ని అందించారని చెప్పారు. ప్రపంచ మేధావిగా గుర్తించబడ్డ అంబేద్కర్ కన్న కలలు నేటికీ అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కుల వివక్ష, అంటరానితనం నిర్మూలనకు ఆయన చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. నేటికీ దేశంలో అణగారిన వర్గాలపై జరుగుతున్న దాడులు, హత్యలు, హత్యాచారాలు గమనిస్తే దేశంలో రాజ్యాంగం అమలవుతోందా అనే అనుమానాలు కలుగుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత రాహుల్ గాంధీ, పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి నాయకత్వంలో అంబేద్కర్ ఆశయ సాధన దిశగా ప్రతి ఒక్కరు పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పిసిసి ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు పాటుపడుతామని చెబుతూనే దేశంలోని ప్రజల మధ్య కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చిచ్చుపెట్టేలా వ్యవహరిస్తోందని ఆరోపించారు. అంబెడ్కర్ రచించిన రాజ్యాంగాన్ని సైతం మార్చి తమకు అనుకూలంగా రాసుకోవడానికి జరుగుతున్న కుట్రలను ఎదుర్కోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శి చిత్తూరు శివశంకర్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ రచించిన రాజ్యాంగం నేడు దేశంలో అమలవుతుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. రాజ్యాంగం అమలు కోసం ఎస్సీ, ఎస్ టి, బీసీ, మైనారిటీల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ ఐరాల లోకేశ్ మాట్లాడుతూ అంబేద్కర్ వర్ధంతి రోజున ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామని ప్రతిజ్ఞ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ తో కలిసి రావాలని మేధావులకు, ప్రజాస్వామ్యవాదులకు, విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్టి విభాగం తిరుపతి జిల్లా అధ్యక్షుడు జ్యోతిశ్వర్ నాయక్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు శివ బాలాజీ, ఎస్సీ విభాగం రాష్ట్ర కన్వీనర్ బోయన నరేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## లాయర్ సూదాకర్ రెడ్డి... ఇది నీకు న్యాయమేనా

**– కాళ్ళకు చెప్పులు దరించి అంబేడ్కర్‌కి మాల వేయడం తగునా..**



**సూళ్ళూరుపేట, మేజర్‌న్యూస్:** భారత దేశం లో ఉన్న దళితులు ఆరాధ దైవం రాజకీయాల్లో చెరగని ముద్ర వేసుకున్న న్యాయ కోవిదుడు ఆర్థిక వేత్త, రాజనీ జ్ఞడు, భారత రాజ్యాంగంలో 140 కోట్ల జనాభాకి. కీలక పాత్ర దారి దళిత జాతి.ముద్దు బిడ్డ అట్టడుగు స్థాయి నుంచి కేంద్ర న్యాయ శాఖా మంత్రిగా పదవి ని అధిరోహించి సమాజ తీరును పరిశీలించి ప్రపంచ ము లోనే ఎదురులేని రాజ్యాంగాన్ని సువర్ణ అక్షరాలతొ రచించి .తరాలు, యుగాలు, మారిన భారత మాత ముద్దు బిడ్డ. భీమ్ రావు, బాబా సాహిబ్. డాక్టర్ బిఆర్ అంబెడ్కర్ 65 వ వర్ధంతి సందర్భంగా శనివారం సూళ్లూరుపేట పట్టణం బస్టాండ్ సెంటర్‌లో ఉన్న అంబెడ్కర్ విగ్రహానికి పూలమాల వేసేందుకు వచ్చిన సీనియర్ న్యాయవాది, తెలుగు దేశం పార్టీ జిల్లా నాయుకుడు తిరు మూరు సుధాకర్ రెడ్డి,అయన కాళ్ళకు ఉన్న చెప్పులతో పూల మాల వేసి నివాళులు అర్పించిన లాయర్ సుదాకర్ రెడ్డి, ఇది గమనించింన అంబేడ్కర్ వారసులు. సుదాకర్ రెడ్డి గత ఏడాది కూడా ఇదే జరిగిందే ఈ రోజు కూడ జరిగిందని దీంతో అంబేడ్కర్ ని అవమానించిన లాయర్ సుదాకర్ రెడ్డి, అంబేడ్కర్ విగ్రహానికి పాలాభి షేకం చేయాలి. అంటూ దళిత జాతి భగ్గమంది. రాజకీయం కోసం దళితులను అవమాన పరుస్తారా. ఇది మీకు న్యాయమేనా సుదాకర్ రెడ్డి, దీన్ని దళిత సంఘాలు, దళిత జంద్ర లిస్టుల సంఘం,ఐ డి జెయన్ అధ్యక్షులు డి. కిరణ్ కుమార్‌లు ఖండించారు.

## సంతానం లేని దంపతులకు శుభవార్త



**కుప్పం, మేజర్‌న్యూస్:** సంతానం లేమి సమస్య అనేక మంది జంటలను కుంగదీస్తుంటుంది. అసలు ఈ సమస్య ఎందుకు వస్తుందో కూడా అర్థం కాక చాలా మంది బాధపడుతుంటారు. తల్లిదండ్రులవుదామన్న కల నెరవేరక ఇబ్బంది పడుతుంటారు. ఆరోగ్యంగా అన్ని బాగున్నా తమ సమస్య ఏంటో తెలియక సతమతమవుతుంటారు. కుప్పం పట్టణం, ఇతర ప్రాంతాలల్లో వందత్వంతో బాధపడుతున్న వారికి ప్రయోజనం చేకూర్చాలనే లక్ష్యంతో కుప్పం బి.ఆర్.డి మల్టీ స్పెషాలిటీ మెడికల్ డైరెక్టర్ డా. బి ఆర్ సురేష్ బాబు ఆదేశాల మేరకు సీనియర్ గైనకాలజిస్ట్ డా. హరిత మండవ గారు, నోవా పెర్టిలిటీ సెంటర్ సీనియర్ పెర్టిలైటీ వైద్య నిపుణులు డా. లావణ్య ఆధ్వర్యంలో ఉచిత సంతాన సాఫల్యత వైద్య శిబిరం ను డిసెంబర్ 14వ తేదీ ఆదివారం రోజున నిర్వహిస్తామని వారు తెలిపారు. అతి తక్కువ శాతం ఫలితాలుండే ఐవిఎఫ్ రంగంలో 70% వరకు ఫలితాలాల్లో అగ్రగామి నోవా పెర్టిలైటీ సెంటర్ – బెంగళూరు.అతి తక్కువ ధరకే ఐవిఎఫ్ ప్యాకేజీ ను అందించబడును అని తెలిపారు.ఈ శిబిరం నందు 20 సంవత్సరాల నుండి గర్భం ధరించలేనివారు. రిపోర్టులు మాములుగా గర్భం ధరించలేనివారు. బహుళ ఐయుఐ, ఐవిఎఫ్ వైపాల్యాలు.పిసిఓఎస్ సమస్యలు, ఫాలోపియన్ మూసుకోపోవడం. వీర్యం కౌంట్ తక్కువుగా ఉండడం, వీర్యం కౌంట్ లేకపోవడం.పైన తెలిపిన లక్షణాలు ఉన్నవారికి ఈ శిబిరం నందు ఉచితంగా వైద్యుల సంప్రదింపులు, కౌన్సిలింగ్ ఇవ్వబడును అని తెలిపారు.మరిన్ని క్యాంపు వివరాల కోసం ఈ నంబర్లను సంప్రదించాలన్నారు.

## ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో అంబేద్కర్‌కి నివాళులు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని శ్రీకాళహస్తి పట్టణం అంబేద్కర్ విగ్రహం వద్ద శ్రీకాళహస్తి ప్రజా సంఘాలు నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు పులి శ్రీకాంత్, అడ్వకేట్ పుష్పలత, సిపిఐ నాయకులు జనమాల గురవయ్య, చారులత, దళిత సీనియర్ నాయకులు గుమ్మడి బాలకృష్ణయ్య, రిటైర్డ్ ఉద్యోగులు నాగరాజు, సిద్దయ్య, కాంగ్రెస్, సుబ్బరామయ్య, భాస్కర్, దళిత యువ నాయకులు, కయ్యూరు శివ, పేయూరు కస్తూరయ్య, దారా వినోద్, పులి కస్తూరిఅయ్యా, తదితరులు పాల్గొన్నారు.





## గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు, తిరుపతి రీజియన్ పల్లం శాఖ డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 100 మంది ఖాతాదారులకు కంటి పరీక్ష జరిపి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, దోరైవేలు, యామిని, ఆంద్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు పల్లం బ్రాంచి సిబ్బంది పాల్గొన్నారు. ఆంద్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు తిరుపతి రీజినల్ మేనేజర్ శ్రీ ప్రకాష్ రత్న బాబు చొరవతో తిరుపతిలో ఉన్న 49 శాఖలలో ఐ క్యాంప్ నిర్వహించటం ఖాతాదారులుకు బాగా ఉపయోగపడుతుంది అని వారు హర్షం వ్యక్తం చేశారు.

## రోటరీక్లబ్‌కి ప్రశంసా పత్రం



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర అరవింద్ హాస్పిటల్ శనివారం పేదలకు విశిష్ట సేవలు అందించిన వారికి ఆసుపత్రి వారు ప్రశంసా పత్రం అందజేశారు. నాయుడుపేట రోటరీ క్లబ్ తరపున ప్రెసిడెంట్ ఎలెక్ట్ రామ మోహన్, చంద్రశేఖర్ పాల్గొని అరవింద్ హాస్పిటల్ వారు అందజేసిన ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యం మాట్లాడుతూ నాయుడుపేట రోటరీ క్లబ్ వారు మా హాస్పిటల్ తరపున ఐ క్యాంపు నిర్వహించి ఎంతోమందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్ చేసే విధంగా తోడ్పాటు అందించారు. అదేవిధంగా నాయుడుపేట, చుట్టుపక్క ప్రాంతాల ప్రజలలో అనేక సేవా కార్యక్రమాలు రోటరీ క్లబ్ వారు చేస్తున్నారు. అందులో ముఖ్యంగా పేద విద్యార్థులకు ఉచితంగా ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం అందజేస్తూ నిరుపేదలకు వైద్య సదుపాయము, ఒంటరి మహిళకు ఆర్థిక అభివృద్ధి చెందే విధంగా చేయూత అందిస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని నాయుడుపేట రోటరీ క్లబ్ వారిని ప్రశంసించారు. ఈ సందర్భంగా నాయుడుపేట రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ ఎలెక్ట్ రాము మోహన్ మాట్లాడుతూ మేము చేసే సేవా కార్యక్రమాలను గుర్తించి శ్రీ వెంకటేశ్వర అరవింద్ ఆసుపత్రి తిరుపతి వారు అందించిన ప్రశంసా పత్రం చాలా ఆనందంగా ఉంది . మేము చేసే ప్రతి కార్యక్రమం విజయం వెనక మా రోటరీ క్లబ్ సభ్యులు సహకారం మరియు కొంతమంది దాతల దాతృత్యం ఎంతో ఉందని అన్నారు. అరవింద్ ఆసుపత్రి వారిచ్చిన ప్రోత్సాహం మరింత బాధ్యతలు పెంచి ఇంకా అనేక సేవా కార్యక్రమాలు చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెళ్లకూరు చాగనం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ గౌరీ శంకర్, శ్రీ వెంకటేశ్వర అరవింద హాస్పిటల్ వైద్యులు సిబ్బంది యాజమాన్యం వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.



## వరద బాధిత ప్రాంతాలు పిల్లలకు విద్యా సమాగ్రి పంపిణీ

**– తేజ భారత్ వ్యవస్థాపకురాలు కోలా విశాలాక్షి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి తేజోభారత్ వ్యవస్థాపకులు, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యురాలు కోలా విశాలాక్షి శనివారం సత్యవేడు నియోజకవర్గం కేవీబీపురం మండలం కలత్తూరు గ్రామంలో ఇటీవల జరిగిన వరద బాధితులు 66 మంది పిల్లలకు వివిధ ఆహార పదార్థాలు, బట్టలు, స్టేషనరిస్, పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. వరద బాధితులు కోలా విశాలాక్షిని అభినందించారు.

## దళితుల ఆరాధ్య దైవం డా.బి.ఆర్.అంబేడ్కర్‌కి ఘన నివాళి



**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** పట్టణ ప్రాంతంలోని ఆర్.టి.సి. బస్టాండ్ సెంటర్ లో ఉన్న దళితుల ఆరాధ్య దైవం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్. అంబేడ్కర్ వర్ధంతిని దళిత సంఘాలు అయినటువంటి మాల మహానాడు, అంబేడ్కర్ పోరాట సమితి, షార్కేంద్రంలో ఉన్న అంబేడ్కర్ వారసులు, ఆధ్వర్యంలో శనివారం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ దళిత ‘ పేదత వర్గాల వారు అగ్రవర్ణాల దగ్గర బానిస బ్రతుకులను చూస ఓర్వలేక ఆయన దళితులకు సమానత్వం కోసం పోరాడి ఓటు హక్కను కల్పించిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు. అంతే కాకుండా రాజకీయంగా, ఆర్థికంగా ఎదగ డానికి రిజర్వేషన్లు ను తీసుకు వచ్చి విద్యను అందించిన మహా నేత బాబా సాహెబ్ అంబేడ్కర్ అని అన్నారు.అయితే దేశంలో, రాష్టంలో కుల వివక్ష మాత్రం ద ళితులను వెంటాడ తూ ఉందని . మన జాతి వాళ్ళ ను కొన్ని చోట్ల దేవాలయాలకు ప్రవేశం లేకుండ గుడికి దాశాలు వేసిన సంఘటనలు కూడ ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయుకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేడ్కర్‌కు ఘన నివాళులు అర్పించిన మండల అధికారులు

వాకాడు మేజర్ న్యూస్ : మండలం లో భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ వర్ధంతి ని శనివారం మండల కేంద్రంలో ఉన్న మండల ప్రజా పరిషత్ సముదాయ భవనములో మహానీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి చిత్రపటానికిడాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్, మండల ప్రజా పరిషత్ పరిపాలన అధికారి సి శ్రీనివాసులు పూలమాలవేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి, భారత దేశానికి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ చేసిన సేవలను కొనియాడారు. ప్రపంచంలోని ప్రజాస్వామ్యంగా చేసిన ఘనత, రాజ్యాంగం ద్వారా భారతదేశం ఎంతో అభివృద్ధి చెందడంతో పాటు పేద,బడుగు,బలహీన వర్గాలు, మైనార్టీలు తో పాటు ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ సమానత్వం హక్కు వచ్చిందని, ప్రపంచంలో అనేక రంగాలలో అత్యున్నత స్థానంలో భారతీయులు ఉన్నారంటే డాక్టర్ అంబేడ్కర్ పుణ్యమే నన్ని అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్,మండల ప్రజా పరిషత్ కార్యాలయ ల సిబ్బంది పాల్గొన్నారు.



# మూడవ విడత చైతన్య యాత్ర ప్రారంభం

**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** మూడవ విడత చైతన్య యాత్ర కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు శనివారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా (అమలాపురం) జిల్లా రెవిన్యూ అధికారి కె. మాధవికి సిపిఎస్ రద్దు, పాత పెన్షన్ పునరుద్ధరణ,పెండింగ్ డిఎ,ఐఆర్ లు విడుదల,నూతన పి ఆర్ సి అమలు కై రాష్ట్ర ప్రభుత్వంకు నివేదికను పంపించాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏపీ సిపిఎస్ఈఏ రాష్ట్ర అధ్యక్షుడు బాజీపఠాన్, అసోసియేట్ అధ్యక్షులు చీర్ల కిరణ్,ప్రధాన కార్యదర్శి కరిమి రాజేశ్వర్ రావు,ఏపీ సిపిఎస్ఈఏ తిరుపతి జిల్లా కోశాధికారి చలపతి,ఏపీజిఇఏ కోనసీమ ప్రెసిడెంట్, జేఏసీ సభ్యులు మల్లిబాబు,సభ్యులు మద్దాలా బాబు,వీర బాబు,ప్రసాద్,ఏపియుపి డిజిఇఏ రాష్ట్ర కోశాధికారి దుర్గ ప్రసాద్,వర్కింగ్ ప్రెసిడెంట్ జీవన్ సాగర్, అవుట్ సోర్సింగ్ స్టేట్ చైర్మన్ నక్కా వెంకటరత్నం,సభ్యులు ముత్యాలు,రాజగోపాల్,



వెంకటరమణ,హరి, మస్తాన్,శేషు, సత్యనారాయణ,జిల్లా కార్యవర్గ సభ్యులు, గ్రామ వార్డు సచివాలయం,ఐక్యవేదిక ప్రతినిధులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పుతిన్ పర్యటనకు ప్రతిపక్షాన్ని ఆహ్వానించకపోవడం సరైనది కాదు

**– కాంగ్రెస్ పార్టీనేత డాక్టర్ ఎస్ బత్తైయ్య నాయుడు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** రష్యా అధినేత పుతిన్ రెండు రోజులు పర్యటన కొరకు భారతదేశంనకు రావడం జరిగింది. ఆర్థిక విధానం మీద, ఇంధన వనరులు పెట్రోల్, గ్యాస్ తదితర ప్రొడక్ట్స్ భారతదేశానికి సరఫరా చేయడానికి అంగీకారం కుదిరింది. రక్షణ విధానంలో సింధూరలో ఎస్– 400, వినియోగించిన రీతిలో ఎస్–500 కావాలని వాటిని సరఫరా చేయమని భారత ప్రధాని అభ్యర్థించడం జరిగింది. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని పుతిన్ భారతదేశానికి 1947లో స్వతంత్రం వచ్చినప్పటి నుంచి నెహ్రూ హయాంలో నుంచి, ఇందిరాగాంధీ పరిపాలనలో రాజీవ్ గాంధి, నాన్ – అలియన్స్ దేశాలు విధానంలో రష్యా అన్నివేళలా అన్ని ఆపదలో భారతదేశానికి అండదండలు అందించిందని, ఇప్పుడు వద్దన్నా సరే భారతదేశానికి వచ్చి 26 బిలియన్ డాలర్స్ విలువ కలిగిన అగ్రిమెంట్ చేసుకోవడం జరిగింది. బిజెపి మోడీ ప్రభుత్వం ప్రతిపక్షానికి ఆహ్వానం కూడా



ఇవ్వకుండా చేయడం చాలా దురదృష్టకరమని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇలాంటి నిర్ణయాలు తీసుకోలేదని కాంగ్రెస్ నేత డాక్టర్ బత్తయ్య నాయుడు తెలిపారు. నెహ్రూ నుంచి రాజీవ్ గాంధీ వరకు సోవియట్ రష్యాతో చేసుకున్న ఒప్పందాలు వల్లనే ఈనాడు భారతదేశానికి రక్షణ రంగంలో తిరుగులేని విధంగా ఉందని దీనికి కారణం కాంగ్రెస్ విధానాలు అని, కానీ మోదీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాని కుని చేసి అధికారానికి వస్తు ఒక్క పార్టీ, ఒకే నాయకుడు అనే నినాదంతో రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ, నియంతగా ప్రవర్తిస్తూ ఉన్నారని, దీనిని యావత్ భారత దేశ ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. బిజెపి మోదీ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికలలో ప్రజలు గుణపాఠం చెబుతారని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్. ఎస్. బత్తైయ్య నాయుడు తెలియజేశారు.

## మతోన్మాద శక్తుల నుండి భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

**– సిపిఐ చంద్రగిరి మండల కార్యదర్శి, ఎన్ శ్రీరాములు**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** భారతదేశంలో మతోన్మాద శక్తుల నుండి భారత రాజ్యాంగాన్ని మనమే కాపాడుకోవాలని సిపిఐ మండల కార్య దర్శి శ్రీరాములు అన్నారు. చంద్రగిరి పట్టణ టవర్ క్లాక్ వద్ద 69వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి ఎన్ శ్రీరాములు మాట్లాడుతూ ఈ దేశంలో బిజెపి పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్న ప్రాంతీయ పార్టీలు నుండి రాష్ట్ర ప్రజలను దేశ ప్రజలను కాపాడుకోవాలన్నారు. ఎంతోమంది కృషి ఫలితంగా ఈ భారత రాజ్యాంగాన్ని రచించిన నిర్మాతలు రాజ్యాంగాన్ని క్రోడీకరించి ఒక నిర్దిష్టమైన సంకల్పంతో మన దేశానికి అందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలన్నారు. ఎన్నో తరాలకు ఉపయోగపడే భారత రాజ్యాంగాన్ని ఈరోజు కొంతమంది దేశద్రోహులు ఆరాశక శక్తులు ఈ



రాజ్యాంగాన్ని తప్పుదోవ పట్టిస్తూ వారి సొంత స్వభావాల కోసం రాజ్యాంగాన్ని మార్చే విధంగా నేటి పాలకులు ప్రయత్నిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా ఈ దేశ జనాలు గ్రహించాలని లేనియెడల మన దేశానికి నేటి పాలకుల నుండి వచ్చే ప్రమాదం చాలా దారుణంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జి కేవైరాజా, రవిచంద్ర, రామారావు, శంకరయ్య రవి తదితరులు పాల్గొన్నారు.

## వాకాడు మండలం లో వాడవాడ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**వాకాడు మేజర్ న్యూస్ :** మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



వర్ధంతి వేడుకలను ఘనంగా జరిగింది. శనివారం మండల కేంద్రమైన వాకాడులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి టిడిపి నాయకులు, మాజీ ఏఎంసి చైర్పర్సన్ పాపా రెడ్డి మనోజ్ కుమార్ రెడ్డి, టిడిపి నాయకుడు సన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, మండల టిడిపి కన్వీనర్ దువ్వూరు మధుసూదన్ రెడ్డి, కేవి సీ ప్రెసిడెంట్, టిడిపి సీనియర్ నాయకుడు దినకర బాబు, నెల్లూరు సుధాకర్ రెడ్డి పలువురు నాయకులు పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించారు, కొండూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి టిడిపి మండల కన్వీనర్ దువ్వూరు మధుసూదన్ రెడ్డి పూలమాలు వేసి ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా మండల పార్టీ కన్వీనర్ మధు రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావుని, భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ సమానత్వం హక్కులు వచ్చాయన్నారు. మండలంలోని వాడవాడలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకను ఘనంగా జరుపుకున్నారు.

# స్వేచ్ఛ స్వాతంత్రం అందించిన మహనీయుడు డా.బీఆర్.అంబేద్కర్

సొసైటీ అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్య



**ఓజిలి, మేజర్‌న్యూస్** భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శనీయమని భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక అసమానతల పై అలుపెరుగని పోరాటం చేసి అణగారిన వర్గాల విద్యా భివృద్ధికి కృషి చేసిన సామాజిక దార్శనికుడు స్వేచ్ఛ స్వాతంత్రం అందించిన మహనీయుడు డాక్టర్ బీఆర్అంబేద్కర్ అని సొసైటీ అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత డాక్టర్ దార అంకయ్య పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఓజిలి మండల లోని కురుగొండ గ్రామంలో యువకులు, కూటమినేతలతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనం గా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజా స్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి, దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సంద ర్భంగా ఆ మహనీయుని అడుగు జాడలలో నడవడాని కి పునరంకితం అవ్వాలని పిలుపు నిచ్చారు. నవభారత నిర్మా ణంలో అంబేద్కర్ పోషించిన పాత్ర విశేషమైం దన్నారు. సమాజంలో అంట రానితనం, బాని సత్వం, అస్పృశ్యతల నిర్మూ లనకు, వివక్ష పై అలుపెరుగని పోరాటం చేసి, అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్‌కే దక్కుతుందని అన్నారు. అందరూ సమానంగా, ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు, రిజర్వేషన్లు, అన్ని వెనుకబడిన వర్గాలకు సమానత్వం రావడానికి ముఖ్య కారణం అంబేద్కర్ పోరాటమే అని సొసైటీ అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్య అన్నారు. విద్యార్థులు, యువత, ప్రజలు అందరూ ఆ మహనీయుడు అరుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. వారి వెంట బి.రవి, టి .రవి, పి.అంకయ్య, టి.భాస్కర్, టి.రత్నం, కూటమి నేతలు పాల్గొన్నారు.

# చిన్నగొట్టిగల్లులో ఘనంగా డా.బీఆర్.అంబేద్కర్ వర్ధంతి



**యర్రావారిపాలెం (చిన్నగొట్టిగల్లు) , మేజర్ న్యూస్:** చిన్నగొట్టిగల్లు మండల తహసీల్దార్ కార్యా లయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఎండీపీఎస్ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహిం చారు. తహసీల్దార్ భాగ్యలక్ష్మీ డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, కొవ్వొత్తులతో దీపారాధన వెలిగించి నివాళులు అర్పించారు. ఎండీపీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు, తిరుపతి జిల్లా అధ్యక్షులు తేనేపల్లి గురు శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ ఎండీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యాలయంలో 69వ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించి, ముందుకు సాగా లని కోరారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీఓ ఆఫీస్ సిబ్బంది సోమశేఖర్ రెడ్డి, సూపర్ ఇంటెంట్ సతీష్, ఎండీపీఎస్ జిల్లా ఇన్చార్జి సుండుపల్లి రవి, జిల్లా ఉపాధ్యక్షులు జి.ఆదినారాయణ, ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు పురుషోత్తం, పుంగనూరు నియోజకవర్గ అధ్యక్షులు హరిప్రసాద్, చిన్నగొట్టిగల్లు మండల అధ్యక్షులు ఆర్.వెంకట రమణ, రొంపిచెర్ల మండల అధ్యక్షులు రామానుజులు, రొంపి చెర్ల మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రాము పాల్గొన్నారు.

## సమసమాజ స్థాపకుడు అంబేద్కర్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్**



అన్ని వర్గాలకు నిస్వార్ధంగా సేవ చేసి సమ సమాజ స్థాపకుడుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిలిచారని మహిళా వర్సిటీ రిజిస్ట్రర్ ఎన్ రజిని కొనియాడారు. పద్మావతి మహిళా వర్సిటీ ఎన్ఎస్ఎస్ బ్యూరో ఆధ్వర్యంలో శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిజిస్ట్రర్ రజని ముఖ్య అతిథిగా పాల్గొని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ప్రొ.ఇందిరా ముజీబ్, డా.పి.తవిత తులసి, ప్రొ.సి.వాణి, ప్రొ.టి.సుధా, ప్రొ.ఐ.వి.లలిత కుమారితో కలసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, వాలంటీర్లు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, పిఆర్వో డా.రజని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్, బీపీఎస్‌పై అవగాహన కల్పించండి

## కమిషనర్ ఎన్.మౌర్య




**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** నగరంలో అనుమతులకు విరుద్ధంగా చేపట్టిన భవనాలు, అనుమతులు లేకుండా వేసిన లేఅవుట్ల క్రమబద్ధీకరణ కోసం ప్రభుత్వం అందించిన ఎల్ఆర్ఎస్, బీపీఎస్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. శనివారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్, బీపీఎస్ పై పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, సిబ్బందితో శనివారం కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయా వార్డుల వారీగా ఎల్ఆర్ఎస్, బీపీఎస్, ఐ.బి.ఎల్.పి దరఖాస్తులు, పరిష్కారం పై అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్లానింగ్ సెక్రటరీలు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, అనధికార నిర్మాణాలు, అక్రమ లేఅవుట్లను గుర్తించి నోటీసులు ఇవ్వాలని తెలిపారు. ఎల్ఆర్ఎస్, బీపీఎస్ లకు సంబంధించి భవన యజమానులకు అవగాహన కల్పించి పరిష్కరించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఆగష్టు 31 వ తేదీ లోపు జరిగిన నిర్మాణాలను ఎల్ఆర్ఎస్, బీపీఎస్ ద్వారా క్రమబద్ధీకరణ చేసుకోవాలని ప్రజలకు తెలపాలన్నారు. గడువు అనంతరం క్రమబద్ధీకరించుకోని భవనాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఇకపై బిపిఎస్ అవకాశం రాదనే విషయాన్ని ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. మీ వద్దకు వచ్చిన ఎల్ఆర్ఎస్, బీపీఎస్ దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఈ సమావేశంలో డిసిపి ఖాన్, ఎసీపీ లు మూర్తి, మధు, టిపిబివో లు వంశి, సంతోష్, టౌన్ ప్లానింగ్ సెక్రెటరీ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# సమాజ నిర్మాత అంబేద్కర్



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్**

ప్రపంచంలో మేధావి వర్గానికి చెందిన మహా వ్యక్తిగా ఆధునిక సమాజ నిర్మాతగా బడుగు బలహీన వర్గాల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎస్వియూ రిజిస్ట్రర్ భూపతి నాయుడు పేర్కొన్నారు. శనివారం ఎస్వియూలోని సెనేట్ హాల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రధాన ద్వారం వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, లైబ్రరీలోని విగ్రహానికి అతిథులు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సెనేట్ హాల్లో జరిగిన సెమినార్ కు అధ్యక్షత వహించిన డీన్ ఆచార్య చంద్రాయుడు మాట్లాడుతూ అంబేద్కర్ మరాఠా ప్రాంతంలో పుట్టి భారతీయుల జీవితాలను అధ్యయనం చేసిన సామాజిక వేత్త అంబేద్కర్ అని కొనియాడారు. ద్రావిడ విశ్వవిద్యాలయం మాజీ డీన్ ఆచార్య పెంచలయ్య మాట్లాడుతూ డా? అంబేద్కర్ సమానత్వంతో పాటు స్వేచ్ఛ గురించి మాట్లాడాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వియూ ఎస్సీ ఎస్టీ బిజీ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాసులు, ఆచార్యులు, వెంకటేశ్వర్లు, సుధారాణి, సుధాకరయ్య , జయచంద్ర, గోపినాయక్, అకడమిక్ కన్సల్టెంట్లు, బోధనేతర సిబ్బంది, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థి సంఘం నాయకులు మురళి, చిరంజీవి, నారాయణ, పరిశోధన విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శనీయమని సామాజిక వర్గాల విముక్తి ప్రదాత,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా ప్రతి భారతీయుడి మనోఫలకాలపై చెరగని ముద్ర జనసేన పార్టీ మండల అధ్యక్షులు విజయ్ మల్లాం కొనియాడారు. శనివారం బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండలంలోని చెంబేడు గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి జనసేన పార్టీ మండల అధ్యక్షులు విజయ్ మల్లాం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు.దేశంలో అందరూ స్వేచ్ఛగా జీవించే హక్కు రాజ్యాంగం ద్వారా కల్పించారన్నారు.యువత అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఆయన అడుగు జాడల్లో నడవాలన్నారు.విద్యను అన్ని వర్గాల ప్రజలకు అందించడం అంబేద్కర్ ఆశయం అని స్పష్టం చేశారు.నవభారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు.దేశంలో కుల నిర్మూలనకు కృషిచేసిన మహనీయుడని చెప్పారు.దేశంలో అంటరానితనాన్ని నిర్మూలించేందుకు అవిరళంగా కృషిచేశారని, ముఖ్యంగా అణగారిన, బడుగు, బలహీనవర్గాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ఆయన తన జీవితకాలం పాటుపడ్డారని గుర్తు చేశారు, ఆయన జీవితం యువతకు మార్గదర్శకం కావాలన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సందీప్,వేణు, కూటమి నాయకులు,గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వాడ వాడలా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**వి.కోట, మేజర్ న్యూస్:** వి.కోట మండల వ్యాప్తంగా భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న,ప్రపంచ మేధావి బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 69 వర్ధంతి వేడుకలు ఊరువాడా ఘనంగా నిర్వహించారు.వి.కోట పట్టణాల్లో, పల్లెల్లో అంబేద్కర్ విగ్రహాలకు,చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘ నాయకులు భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు యు.గణపతి,దొరస్వామి, పలమనేరు నియోజకవర్గం బి. యస్.పి ఇంచార్జ్ శ్రీనివాసులు, దళిత ఐక్యవేదిక అధ్యక్షుడు శివరాం, గోపి, యం.పిపి యువరాజ్, యూత్ ప్రెసిడెంట్ పవన్ గౌడ,శివకుమార్, కురుబ సంఘ మాజీ అధ్యక్షుడు బాలకృష్ణ, ఎంపీటీసీ పి.యన్.హరి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సోమశేఖర్ అంబేద్కర్ అభిమానులు దళిత సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అండగా ఉంటుంది



**ప్రభుత్వ హౌసింగ్ కాలనీలో గ్రౌండ్ ఫ్లోర్‌లో విభిన్న ప్రతిభావంతులకు కేటాయిస్తాం**

**విభిన్న ప్రతిభావంతులై చదువుకుంటున్న విద్యార్థులకు స్కూళ్ళు, కాలేజీలు, యూనివర్సిటీల వద్దనే పెన్షన్ అందిస్తాం**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లో నిర్వహించిన అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం కార్యక్రమంలో స్థానిక ఎం.ఎల్.ఏ ఆరని శ్రీనివాసులు, సత్యవేడు ఎం.ఎల్.ఏ కోనేటి ఆదిమూలం, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, యాదవ కార్పోరేషన్ చైర్మన్ నరసింహయాదవ్, హ్యాండ్ క్రాఫ్ట్ కార్పోరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, డిప్యూటీ మేయర్ ఆర్ సి ముని కృష్ణ, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదా శివం, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి, ఎస్సీ కార్పోరేషన్ డైరెక్టర్ కుమారి, సంఘ నాయ కులులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. వారి సంక్షేమ కోసం అన్ని రకాల తోడ్పాటు ఇవ్వాలని ఆదేశించడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఇంద్రధనస్సు అను ఏడు ప్రాథమిక కార్యక్రమాల క్రింద ప్రభుత్వం ఒక కార్యాచరణ రూపొందించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ ఒక మంచి శుభ సూచికంగా చూడాలని తెలిపారు. ఏ దేశంలో, ఏ రాష్ట్రంలో ఇవ్వనంత సామాజిక బద్రతా పెన్షన్ మన రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. దివ్యాంగులకు రూ. 6 వేలు ప్రతి నెల వారి ఇంటి వద్దకే వెళ్లి అందివ్వడం జరుగుతుందని తెలిపారు. మరి కొంత మందికి సుమారు 15 వేలు పెన్షన్ అందివ్వడం జరుగుతుందని తెలిపారు. చాలా మంది పిల్లలు చదువుకుంటున్నారని వారు ఇబ్బంది పడకుండా రాష్ట ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక మంచి ఉద్దేశంతో స్కూళ్ళు, కాలేజీలు, యూనివర్సిటీల దగ్గరే పెన్షన్ లు అందించే కార్యక్రమం తీసుకురావడం జరిగిందన్నారు. పభుత్వం టిడ్కో గృహాలు మున్సిపాలిటీలలో ఎన్నో చోట్ల నిర్మిస్తుందని, ప్రభుత్వ హౌసింగ్ కాలనీలో గ్రౌండ్ ఫ్లోర్ లో దివ్యాంగులకు కేటాయించడం చాల మంచి పరిణామం ప్రతి ఒక్కరు

1. **పి. పురుషోత్తం రెడ్డి -బ్యాడ్మింటన్**
   సింగిల్స్ : సిల్వర్ మెడల్ – 1
   డబుల్స్ : బ్రాంజ్ మెడల్ – 1
2. **ఎం. కాంచనా (వీల్ ఛేర్ -అథ్లెటిక్స్)**
   గోల్డ్ మెడల్స్ – 2
   సిల్వర్ మెడల్ – 1
3. **జి. దివ్య-బ్యాడ్మింటన్**
   సింగిల్స్ : గోల్డ్ మెడల్ – 1
   డబుల్స్ : సిల్వర్ మెడల్ – 1
   బ్రాంజ్ మెడల్– 1
4. **పి. విమల - బ్యాడ్మింటన్ (సింగిల్స్)**
   సిల్వర్ మెడల్ – 1
   బ్రాంజ్ మెడల్ – 1
5. **జి. శివ - బ్యాడ్మింటన్ (డబుల్స్)**
   బ్రాంజ్ మెడల్ – 1
6. **డి. కార్తిక్ - బ్యాడ్మింటన్ (డబుల్స్)**
   సిల్వర్ మెడల్ – 1

వినియోగించుకోవాలని తెలిపారు. చాల మంది వికలాంగులకు కోసం ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందని, తిరుపతి పట్టణ, పరిసర ప్రాంతాల ఉన్న వికలాంగులకు ఒకే హౌసింగ్ కాలనీ ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. స్థానిక ఎంఎల్ఏ ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతులకు అన్ని రకాల సహాయ సహకారాలు, సంక్షేమ పథకాలు అందేలా కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున కృసి చేస్తుందని తెలిపారు. వారి సంక్షేమం కోసం ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

సత్యవేడు ఎంఎల్ఏ కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల కోసం ప్రత్యేక శ్రద్ధ చూపించి, గ్రామీణ ప్రాంతాల్లో పెన్షన్ ఇచ్చే కార్యక్రమంలో పాల్గొన్నప్పుడు గ్రామాల్లో ట్రై సైకిల్స్ కావాలని కోరడం జరిగిందని, అధికారులు వచ్చి నడవలేనీ వారిని గుర్తించి వారి ఊరి వద్దకే ట్రై సైకిల్స్ అందివ్వడం జరిగిందని తెలిపారు. తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ.. సాధారణ మిత్రులకు దీటుగా విబిన్న ప్రతిభావంతులు అన్ని రంగాలలో ముందుండాలని, ప్రభుత్వం వారికి అండగా ఉంటుందనీ తెలిపారు. విభిన్న ప్రతిభా వంతుల కై ప్రత్యేక క్రికెట్ మ్యాచ్ ను ఏర్పాటు చేస్తానని తెలిపారు. డిప్యుటీ మేయర్ ఆర్ సి ముని కృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విబిన్న ప్రతిభా వంతులకై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందని తెలిపారు. హ్యాండ్ క్రాఫ్ట్ కార్పోరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ.. తిరుమల తిరుపతి దేవస్థానం నందు అఫ్ లైన్ లో స్వామి వారిని ఉదయం, సాయంత్రం దర్శించుకునేందుకు ప్రత్యేక అవకాశం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థలలో కార్పొరేషన్ లో ప్రతిభావంతులకు ప్రత్యేక స్థానం కల్పించబడుతుంది.

అనంతరం పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి పారా బ్యాడ్మింటన్ – 2025 పోటీలలో తిరుపతి జిల్లాకు చెందిన క్రీడాకారులు అద్భుత ప్రదర్శనతో పలు పతకాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చారన్నారు. ఈ సందర్భంగా విజేతలను పారా స్పోర్ట్స్ అసోసియేషన్ వారిని అభినందిస్తూ, భవిష్యత్తులో వీరు జాతీయ స్థాయిలో కూడా మెరుగైన విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు సహకరించిన కోచ్‌లు, తల్లిదండ్రులు, సంఘ సభ్యులను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులు, సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్ సమస్యలన్నిటికీ సత్వర పరిష్కారం

## ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ




**దొరవారిసత్రం మేజర్ న్యూస్:** పేదల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది.ఐదేళ్లలో ప్రజా సమస్యలన్నిటిని పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం. స్వీకరించిన ప్రతి ఫిర్యాదుకు ఆయా శాఖల అధికారుల ద్వారా పరిష్కరించడం జరుగుతుందని ఎమ్మెల్యే నె లవల విజయశ్రీ అన్నారు.శనివారం దొరవారిసత్రం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన"ప్రజా దర్బార్"కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మండల స్థాయిలో పనిచేస్తున్న ఆయా శాఖల అధికారులు వారి ప్రగతి నివేదికను సభాముఖంగా వినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఆర్థిక ప్రగతి సాధించడమే కాకుండా,ఆ కుటుంబం లో సమస్యలు పరిష్కరించడమే మా కర్తవ్యం కూడా అని పేర్కొన్నారు.పేదవాడికి నివేశ స్థలం,గృహ నిర్మాణం కల్పించడమే కాకుండా, రహదారుల నిర్మాణాలు, త్రాగునీటి వనరులు, సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు.మొదటి విడతగా ప్రతి ప్రతి మండలంలో ఉన్న రోడ్లకు 2 కోట్లు అభివృద్ధి నిధులను ఎన్ఆర్ఇజేసి గ్రాంట్ కింద పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. అంతే కాకుండా రెండవ విడత కింద 1.5 కోట్ల నిధుల మంజూరుకు ప్రతిపాదనలు సిద్ధం చేశా మన్నారు. ఏ గ్రామంలో కూడా రైతులకు యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారిక సూచించారు.4.1 కిలోమీటర్ వేణు బాక రోడ్డు నిర్మాణానికి త్వరలోనే నిధులు మంజూరు అవుతాయని,త్వరలోనే ఆ రోడ్డు బాగుపడుతుందని సభా ముఖంగా ప్రకటించారు. వెదురుపట్టు గ్రామ ప్రజలు సర్వే నంబర్ 131 లో పట్టాలు ఇచ్చారు కానీ భూమి చూపించలేదని ఆ గ్రామస్తులు ఫిర్యాదు చేశారు.అస్తవ్యస్తంగా మారిన పూల తోట రోడ్డుకు మరమ్మతులు చేయాలని ఆనేపూడి పూల తోట గ్రామాల ప్రజలు అర్జీ సమర్పించారు.ప్రజల నుండి స్వీకరించిన అర్జీలు 58 కాగా వాటిలో పంచాయతీ రాజ్ శాఖకు 21 అర్జీలను సమర్పించారు.14 రెవెన్యూ,ఇతర శాఖల నుండి మరికొన్ని ఫిర్యాదులు స్వీకరించడం జరిగింది వీటి పరిష్కారానికి ఆయా శాఖల అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శైలకుమారి, ఎంపీడీవో గోవర్ధన్ మండల పార్టీ అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడు,పార్టీ కార్యదర్శి మనోహర్ రెడ్డి,టి డి పి అధికార ప్రతినిధి సుధాకర్ రెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షులు గోను జకరయ్య, మైనారిటీ సెల్ నాయకుడు షబ్బీర్,పిఎసిఎస్ డైరెక్టర్ సంచి విజయకుమార్,ఏకొల్లు మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి,ఆది ముని,మురళీ రెడ్డి,ఇట్టిగుంట రత్నయ్య,రాజేంద్రప్రసాద్, జాన్ రమేష్ అన్ని శాఖల అధికారులు, పార్టీ నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్ డి హెచ్ ఆర్ విద్యాసంస్థలలో డాక్టర్ అంబేద్కర్ కు నివాళులు



**తిరుపతి, మేజర్ న్యూస్:** నగరంలోని న్యూ బాలాజీ కాలనీలో ఉన్న ఎస్ డి హెచ్ ఆర్ విద్యాసంస్థలలో శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి ప్రిన్సిపల్ ఉష నేతృత్వంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పూలమాలవేసి నివాళులర్పించారు. మహనీయుడు అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రిన్సిపల్ ఉషా పేర్కొన్నారు. దేశం కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బోధ నేతల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## రెండో విడుత యూరియా పంపిణీ

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** మండలంలోని బంగారమ్మ పేట గ్రామ సచివాలయం పరిధిలోని పంచాయతీ రైతులకు రెండో విడుతా యూరియాను సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు డా.నెలవల విజయ్ శ్రీ,సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం ఆదేశాలు మేరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియాను పంపిణి చేశామని స్థానిక టీడీపీ నాయకులు ఇరుగు వెంకటసుబ్బయ్య అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా కార్డు తీసుకున్న ప్రతి ఒక్క రైతుకు యూరియాను పంపిణి చేశామన్నారు.రైతులు యూరియ పట్ల ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కూటమి ప్రభుత్వంలో రైతులకు యూరియ ఎలాంటి కొరత లేకుండా సజావుగా అందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు గుంటపూడి గురవయ్య,శేఖర్ తదితరులు ఉన్నారు.




# ఘనంగా డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ వర్ధంతి



**యర్రావారిపాలెం, మేజర్ న్యూస్:** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69 వ వర్ధంతిని మండల టీడీపీ యువత అధ్యక్షుడు బొమ్మల జగదీష్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. యర్రావారి పాలెం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. వర్ధంతి కార్యక్రమానికి కులమతాలకు అతీతంగా ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా బాల సుబ్రమణ్య స్వామి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి, పేద ప్రజల కోసం చేసిన సేవలను గురించి వివరించారు. అనంతరం అంబేద్కర్ భవన నిర్మాణానికి తహసీల్దార్ వాసుదేవ కుమార్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు బాల సుబ్రమణ్య స్వామి, టీడీపీ మండల అధ్యక్షులు దేశి రెడ్డి రఘునాథ్, రాష్ట్ర రజక సంఘం డైరెక్టర్ అన్నాసముద్రం మధు, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మహేష్ నాయుడు, సీనియర్ నాయకులు విశ్వనాథరెడ్డి, దళిత సంఘం నాయకులు శంకరయ్య, ప్రజా సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మండలంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**తొట్టంబేడు మేజర్‌న్యూస్:** కొట్టంపూడి మండలంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు రావిళ్ళ మునిరాజ నాయుడు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ భారత దేశంలో రాజ్యాంగ నిర్మాత, సమాజంలో అసమానతలు తొలగిపోవడానికి ఎనలేని కృషి చేసిన గొప్ప దార్శనికులు, భారతరత్న బాబా సాహెబ్ డా. బీఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా తొట్టంబేడు మండల ఎంపీడీఓ కార్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మునిరజా నాయుడు, బాలాజీ, వెంకట సుబ్బయ్య, భాస్కరయ్య, సునీల్, ఖాద్దర్, మనోహర్ పాల్గొన్నారు.



## అంబేద్కర్‌కు ఘన నివాళి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రమైన వెదురుకుప్పంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు మోహన్ మురళి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు ఘన నివాళులర్పించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ చిరస్మరణీయుడని కొనియాడారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు లోకనాథ్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, రాజశేఖర్ వర్మ, చంగల్రాయిరెడ్డి, అమర్నాథ్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



## భారతదేశానికి దిశా నిర్దేశం చేసింది అంబేద్కర్

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి భారతదేశానికి దిశానిర్దేశం చేశారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్ బాబు అన్నారు. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా కార్వేటనగరం కూడలి రోడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసినివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యు న్నతికి ఎనలేని కృషి చేశారన్నారు. కార్యక్రమంలో నాయకులు మధుసూదన్‌రాజు, ధనపాల్, భాస్కర్, నాగరత్నమ్మ, పోతుగుంట కృష్ణమూర్తి, శివ పాల్గొన్నారు.



## వాడ వాడలా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి

**తడ, మేజర్‌న్యూస్:** మండలంలోని పులివేంద్ర గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్బంగా పులివేంద్ర గ్రామ ప్రజలు, యువత, దళితనాయకులు ఎంబేటి. రామాంజనేయులు, సుబ్బారావు, సర్పంచ్ పులి రామూర్తి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌కు పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతి ఒక్కరికి దేవుడితో సమానమని, అణగారిన వర్గాల అభ్యున్నత కోసం నిరంతరం శ్రమించిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.



## శ్రీరామ్ తాళ్లూరిని కలిసిన జనసేన నాయకులు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సినీ నిర్మాత శ్రీ రామ్ తాళ్లూరిని హైదరాబాద్‌లోని వారి స్వగృహం నందు పుంగనూరు నియోజకవర్గ జనసేన నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి గత కొన్ని రోజులుగా పుంగనూరు నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ పరిస్థితులను, పుంగనూరు మండల అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలియచేసి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో, పార్టీ నిర్మించబోయే నూతన కమిటీలలో కష్టపడిన జనసైనికులకు ప్రాధాన్యత కల్పించాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ చిత్తూరు జిల్లా ప్రోగ్రామ్స్ కమిటీ కార్యదర్శి చైతన్య రాయల్, నాయకులు వినోద్, సందీప్ ,చంద్ర హాసన్, బాలాజీ, మహేష్, రఫీ,శంకర, సుధ మహేష్ పాల్గొన్నారు.



## వందరోజుల కార్యక్రమం పరిశీలన

**యాదమరి, మేజర్‌న్యూస్:** కె.గొల్లపల్లెపదవతరగతి విద్యార్థుల పరీక్షల తర్ఫీదు కోసం ప్రభుత్వం, ప్రతిష్ఠాత్మకగా రూపొందించిన వందల రోజులు కార్యక్రమంను, స్పెషల్‌ఆఫీసర్, ఎంపీడీఓ పి.వీరేంద్ర కెగొల్లపల్లె హైస్కూలు ప్లస్‌ను సందర్శించి, పదవతరగతు విద్యార్థులకు అమూల్యమైన సూచనలు ఇవ్వడం జరిగిందని హెచ్.యం. కం.ప్రిన్సిపాల్ ఎ.పి.లలిత తెలియజేసినారు. తరువాత ఆయనహెచ్.యం. లలిత, ఉపాధ్యాయులు జె.భాస్కర్ రెడ్డి, కనకాచారి, చిట్టిబాబు, కె.భారతిలతో మాట్లాడుతూ విద్యార్థులకోసం, ప్రత్యేక శ్రద్ధ, తర్ఫీదు, తీసుకొని, పిల్లల మంచి భవిష్యత్తు కోసం కృషి చేయాలి సూచించారు. ఆయనతో పాటు కార్యదర్శి సువర్ణ, వెల్ఫర్ అసిస్టెంట్ కవిత వచ్చారు.



## ఘనంగా హోంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవం

### ప్రజాసేవలో హోంగార్డ్స్ సేవలు నిబద్ధతకు నిదర్శనం
### జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా హోంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు పాల్గొని హోంగార్డ్స్ విధులు, వారి బాధ్యత ప్రజా భద్రతలో వారి పాత్రను మరోసారి స్పష్టంగా గుర్తుచేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడం హోంగార్డ్స్ ప్రధాన లక్ష్యం కావాలని, ప్రతి సిబ్బంది విధుల్లో క్రమశిక్షణ, నిబద్ధత, బాధ్యతను ప్రాధాన్యంగా తీసుకోవాలని సూచించారు. హోంగార్డ్స్ అంటే తక్కువ కాదు, కానిస్టేబుల్ అంటే ఎక్కువ కాదు మనమందరం ఒకటే పోలీస్ కుటుంబం. మీ సేవలు అత్యంత విలువైనవి అని పేర్కొన్నారు సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక కార్యక్రమాలు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హోంగార్డ్స్ సిబ్బంది ఆరోగ్య పరిరక్షణ కోసం మెడికల్ హెల్త్ క్యాంప్, శారీరక దృఢత్వం కోసం స్పోర్ట్స్, గేమ్స్ నిర్వహించబడుతున్నాయని ఎస్పీ తెలిపారు. సిబ్బంది శారీరకమానసిక ఆరోగ్యానికి యోగా, ధ్యానం, వ్యాయామాలు నిరంతరం అలవర్చుకోవాలని సూచించారు. విధి బాధ్యతలు భద్రతా నిబంధనలు ప్రతి హోంగార్డు తన బాధ్యతను పూర్తిస్థాయిలో నిర్వర్తించి ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించాలని సూచించారు. ప్రయాణాలలో హెల్మెట్ తప్పనిసరి, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్‌లైసెన్స్ కలిగి ఉండాలని ఎస్పీ హెచ్చరించారు. భీమా పథకాలు భద్రత కోసం సిబ్బంది భవిష్యత్ భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన వంటి పథకాలలో తప్పనిసరిగా చేరాలని సూచించారు.సిబ్బంది సమస్యలకు తక్షణ స్పందన డ్యూటీలో ఏ సమస్యలైనా ఎదురైతే వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని, వాటి పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వంతో పాటు జిల్లా పోలీస్‌శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అలాగే సుదీర్ఘకాలం సేవలందించి పదవి విరమణ పొందే వారికి రోజు ప్రోత్సాహక నగదు అందిస్తామని ఎస్పీ భరోసా ఇచ్చారు. విధినిర్వహణలో ప్రత్యేక ఉత్తమత ప్రతిభ కనపరిచిన హోంగార్డ్స్ సేవలను ప్రశంసిస్తూ,సిబ్బందికి ఉత్కృష్ట, అతి ఉత్కృష్ట పురస్కారాలను ఎస్పీ అందజేశారు. ఈ కార్యక్రమంలో అతనిపై ఎస్పీలు రవిమనోహర ఆచారి (శాంతి భద్రతలు) శ్రీనివాసులు, రామకృష్ణ (తిరుమల) (పరిపాలన) శ్రీనివాసరావు (సాయుధ దళం) ఏ ఓ రమేష్ కుమార్, డీఎస్పీలు, సీఐలు ఆర్ఐలు, హోంగార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

## యాదవులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగన్ బహిరంగ క్షమాపణలు చెప్పాలి

### యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ డిమాండ్

**తిరుపతి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని యాదవుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి



యాదవులకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహయాదవ్ డిమాండ్ చేశారు. యాదవులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైయస్ జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా తిరుపతిలో శనివారం జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద తిరుపతి యాదవసమైక్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. నరసింహయాదవ్ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద మాట్లాడుతూ బీసీల ద్రోహి వైయస్ జగన్ అని యాదవ్ కులానికి చెందిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను అవమానించిన జగన్ బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్ రెడ్డి మతిభ్రమించిందని అధికారం కోల్పోయిన జగన్ రెడ్డికి అహం ఏమాత్రం తగ్గలేదన్నారు. లేగ దూడలను పూజిస్తూ కార్డులను చేత పట్టి వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. వైయస్ జగన్ ముఖ్య మంత్రిగా ఉన్న ఐదేళ్ల కాలంలో బడుగులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని, జగన్ రెడ్డి ప్రభుత్వంలో బీసీలకు వేధింపులు వల్ల ఎందరో ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. రాజ్యాంగంపై గౌరవం లేని జగన్ రెడ్డికి ఈ రాష్ట్రంలో పార్టీని నడిపే అర్హత లేదని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మేము ఒక్కటే డిమాండ్ చేస్తున్నామని దేశ వ్యాప్తంగా ఉన్న యాదవ సోదరులకు జగన్ క్షమాపణ చెప్పాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో యాదవ సంఘం ప్రతినిధులు పుష్పావతి యాదవ్, రామచంద్ర యాదవ్ బీజే కృష్ణ యాదవ్, ఈతమాకుల హేమంత్ యాదవ్ అశోక్ సామ్రాట్ యాదవ్ రామా యాదవ్ కృష్ణా యాదవ్ రవిశంకర్ యాదవ్(సుబ్బు) మధుసూదన్ యాదవ్ శంకర్ యాదవ్ లోకనాథం యాదవ్ చెంగయ్య సుబ్రహ్మణ్యం రామారావు రమేష్ యాదవ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** పట్టణంలో వున్న భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ2 శీనయ్య, బాలికల హైస్కూల్ హెచ్ఎం మృదుల హాజరయ్యారు. అలాగే ఆచార్య భరద్వాజ సేవా సంస్థ సభ్యులు అశోక్, లలిత, ఆలవల భాస్కర్, నరేష్, తల్లిదండ్రులు మరియు స్థానికులు కార్యక్రమంలో పాల్గొని వేడుకను విజయవంతం చేశారు. ఎంఈఓ-2 శీనయ్యమాట్లాడుతూ దివ్యాంగులు బలహీనులు కాదు. వారిలో అపారం శక్తి, ప్రతిభ దాగి ఉంది. సరైన అవకాశాలు, ప్రోత్సాహం లభిస్తే వారు సమాజానికి గొప్ప సేవ అందించగలరు" అన్నారు.అదేవిధంగా బాలికల హైస్కూల్ హెచ్ఎం మృదుల మేడం మాట్లాడుతూ,"ప్రతి చిన్నారిలో ఒక ప్రత్యేకత ఉంటుంది. దివ్యాంగ పిల్లలకు ప్రేమతో, సహనంతో నేర్పితే వారు అద్భుతాలు సాధిస్తారు" అని పేర్కొన్నారు. ఆచార్య భరద్వాజ సేవా సంస్థ సభ్యులు లలిత పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ పిల్లల్లో ఉన్న ప్రతిభ మరెవరికీ ఉండదు. వారి టాలెంట్స్‌ను గుర్తించి, అభివృద్ధి చెందేలా మనమందరం కలిసి వారికి సహాయం అందించాలని సూచించారు. భార్గవి, భవిత కేంద్రం ఉపాధ్యాయులు మాట్లాడుతూ, కేంద్రంలో దివ్యాంగ పిల్లలకు అందిస్తున్న ప్రత్యేక బోధనా విధానాలు, రోజువారీ శిక్షణా కార్యక్రమాల గురించి వివరించారు. ప్రతి విద్యార్థికి సదర్ సర్టిఫికెట్లు తప్పనిసరిగా తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. అలాగే ప్రభుత్వం దివ్యాంగ పిల్లల కోసం అందిస్తున్న సంక్షేమ పథకాలు, వివిధ సదుపాయాలు, ఆర్థిక సహాయం మొదలైన అంశాలపై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల మరింత శ్రద్ధ వహించి, బాధ్యతగా చూసుకుంటూ వారిని ముందుకు నడిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలందరికీ ఆటల పోటీలు నిర్వహించబడినవి. ఆటల పోటీల్లో గెలుపొందిన పిల్లలందరికీ ఆచార్య భరద్వాజ సేవా సంస్థ



సహకారంతో లంచ్ బాక్స్‌లను బహుమతులుగా అందజేశారు. అలాగే శ్రీ చిల్డ్రన్ చారిటబుల్ ట్రస్ట్ వారు పిల్లలందరికీ భోజన సదుపాయాన్ని కల్పించారు. జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో గెలుపొందిన భవిత కేంద్రం విద్యార్థులకు ఎంఈఓ-2 శీనయ్య సర్టిఫికెట్లు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. ఇది పిల్లలకు మరింత ఉత్సాహాన్ని, ప్రేరణను ఇచ్చిందని అక్కడి వారు తెలిపారు.పిల్లలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ వేడుక ద్వారా దివ్యాంగుల హక్కులు, వారి సామర్థ్యాలపై సమాజంలో మరింత అవగాహన పెరిగిందని పాల్గొన్న వారు తెలిపారు. చివరగా నిర్వాహకులు కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## విసికె పార్టీ కార్యాలయంలో ఘనంగా

# అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు



**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** వి సి కే పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ కార్యాలయం లో వి సి కె పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జ్ మల్లి చెంగయ్య ఆధ్వర్యంలో డా!! బి ఆర్ అంబేద్కర్ గారి 69వ,వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగింది , ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా వి సి కె పార్టి మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు ఇమిడి శెట్టి సుభాషిణి గారు పాల్గొని అంబేద్కర్ గారి చిత్రపటం నకు పూల మాల వేసి నివాళులు అర్పించారు ఈ కార్యము లో విసికి పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్ చార్జ్ మల్లి చెంగయ్య, మరియు విసికే పార్టీ తిరుపతి జిల్లా కార్యదర్శి పామంజి దనంజయ విసికే పార్టీ దొరవారిసత్రము మండల కన్వీనర్ మల్లి చిరంజీవి గారు విసికే పార్టీ మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు , అనంతరం సూళ్లూరుపేట ఆర్ టి సి బస్సుస్టాండ్ నందు గల డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహమునకు పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు, అనంతరం సూళ్లూరుపేట మండలం లోని సర్వారెడ్డి కండ్రిగ, (పిడిపాళ్ళెం) గ్రామంలో ఉన్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహమునకు విసికే పార్టీ తిరుపతి జిల్లా కార్యదర్శి పామంజి దనంజెయి గారు పూల వేసి ఘన నివాళి అర్పించారు అయన వెంట విసికే పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్ చార్జ్ మల్లి చెంగయ్య, విసికే పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు ఇమిడి శెట్టి సుభాషిణి, విసికే పార్టీ దొరవారిసత్రము మండల కన్వీనర్ మల్లి చిరంజీవి, బి యస్ పి. నాయకులు ఇంగిలాల ఆనంద్ గ్రామస్థులు పాల్గొన్నారు.18ఘనంగా అంబేద్కర్ 69వ వర్ధంతి పెద్దపంజాణి, మేజర్ న్యూస్: ఈరోజు మహనీయులు మహానుభావుడు డాక్టర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని పెద్దపంజాణిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపంజాణి తాహసిల్దారు కార్యాలయం సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి మాల మహానాడు ఆధ్వర్యంలో తహసిల్దార్ హనుమంతు, మండల మాల మహానాడు అధ్యక్షుడు మంజునాథ్, ప్రజా సంఘాల నాయకులుఅంబేద్కర్ విగ్రహానికి ఘనంగా పూలమాలలు వేసి అనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ మరియు రెవిన్యూ సిబ్బంది, మలమహానాడు రాయలసీమ అధ్యక్షుడు కెలవాతి సుబ్రహ్మణ్యం,జిల్లా ప్రచార కార్యదర్శి తిప్పయ్య, దాసనంపల్లి శివయ్య, యువత అధ్యక్షులు వెంకటేష్, యువత ప్రధాన కార్యదర్శి గార్గేయ, జయప్ప, రంగప్ప,గంగులప్ప, జయరాం, నాగరాజు, శివయ్య, రామచంద్ర ,వినోద్, బీసీ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

### నాయుడుపేట ఏఎంసీ ఛైర్మన్ ఉయ్యాల ప్రవీణ్

### -డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు నివాళులర్పించిన ఏఎంసీ ఛైర్మన్ ఉయ్యాల ప్రవీణ్



**నాయుడుపేట, మేజర్ న్యూస్** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి నాయుడుపేట ఏఎంసీ ఛైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు నాయుడుపేట ఏఎంసి ఛైర్మన్ జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్ ఘన నివాళులర్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శనివారం నాయుడుపేట ఏఎంసీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి ఉయ్యాల ప్రవీణ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని కష్టాలు ఎదురైనా అంబేద్కర్ ఎంతో పట్టుదలతో 16 డిగ్రీలు పూర్తి చేశారని అన్నారు. ఆయన జీవితాన్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. మహిళల హక్కుల కోసం, వారి చదువు కోసం అంబేద్కర్ ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. బడుగు, బలహీనవర్గాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం సమర్థవంతమైన పాలకుల చేతికందితే అత్యున్నత ప్రజాస్వామ్య దేశంగా మారుతుందని, అసమర్థపాలకులకు తాను రచించిన రాజ్యాంగం చేరితే విలువ లేకుండా పోతుందని అంబేద్కర్ అన్న మాటలను గుర్తు చేశారు. రాజ్యాంగం ద్వారా వచ్చిన ఓటు హక్కుతో ప్రజలందరూ సమర్థవంతమైన క్రమశిక్షణ గల నాయకులను పాలకులుగా ఎన్నుకోవాలని కోరారు. సమసమాజ స్థాపన కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా నేడు దళిత వర్గాల వారు అత్యున్నత స్థాయిలో ఉన్నారని తెలియజేశారు. దళిత మేధావులు, ప్రజాప్రతినిధులు,దళిత ఉన్నతాధికారులు రాజ్యాంగ హక్కులను కాపాడడం కోసం పనిచేస్తూ,అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ ఛైర్మన్ కె. గోపాలకృష్ణ,పలువురు డైరెక్టర్లు జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## డా.బి.ఆర్ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శం

**నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులల్లా**



**నాయుడుపేట, మేజర్ న్యూస్** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎన్నో ఇబ్బందులు, అవమానాలను ఆయుధంగా మలచుకుని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అయ్యారని, బడుగు వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ .ఫజులల్లా అన్నారు. శనివారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా సిబ్బందితో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల తో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కే దక్కుతుందని కొనియాడారు. ఆ మహనీయుల పుణ్యఫలమే నేడు దళిత వర్గాల వారు అన్నీ రంగాలలో అడుగుపెట్టగలుగుతున్నారని తెలియజేశారు. అన్ని రకాల ఉద్యోగాల్లో రాణిస్తున్నారు అంటే నాడు బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళితులకు ఇచ్చిన హక్కుని తెలియజేశారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని అన్నారు. సామాజిక రుగ్మతలను అనుభవించి భావితరాల భవిష్యత్‌కు రుగ్మతలు అడ్డుకారాదని హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట మున్సిపల్ మేనేజర్ యమ్. ఉరుకుందమ్మ, సీనియర్ అసిస్టెంట్ శ్రీలక్ష్మి,శ్రావణి, గోవర్ధన్, అంథోని మరియు మెప్మా సిబ్బంది నారాయణమ్మ, ఆర్పీలు పాల్గొన్నారు.

## ఘనంగా ఆనందమేరి జన్మదిన వేడుకలు


### -హాజరైన డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్



**తిరుపతిసిటీ,మేజర్‌న్యూస్** శనివారం విశాఖపట్నం సుందర్ నగర్,సెవెంత్ డే అడ్వెంటిస్ట్ చర్చి నందు క్రిస్మస్ సంబరాల్లో భాగంగా 94 సంవత్సరాలు పూర్తిచేసుకుని 95వ సంవత్సరంలో అడుగుపెట్టిన జిల్లెల్ల వరప్రసాద్ ఆనందమేరి పుట్టిన రోజు వేడుకల్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి బిషప్స్ దయాసిస్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్, అమెరికా దేశం నుండి డాక్టర్ ఆనంద్ ప్రసాద్, డైజీ లాజరస్,డనీ లాజరస్,జాస్మిన్ మేసారపు,అతిథులుగా విచ్చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ..ఆమె దేవుని భక్తి మెండుగా కలిగినటువంటి వారిని అలాగే చాలా మందిని చేరదీసి వారికి జీవితంలో స్థిరపడేందుకు సహాయపడ్డారని, ముఖ్యంగా ప్రవీణ్ కు, వారి కుటుంబానికి ఎంతో చేదోడు వాదోడుగా ఉండి కుటుంబాన్ని ఆదుకున్నారని అన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఆమె నిర్వహించిన ఉపాధ్యాయ వృత్తిలో ఎంతో చిత్త శుద్ధితో నిర్వహించడమే కాకుండా కుటుంబంలో పలువురిని క్రమశిక్షణలో పెట్టారని. ఈ కాలంలో కూడా కంటికి రెప్పల కాపాడుకునే కూతుర్లు మరియు కొడుకు కలిగి ఉండడం ఎంతో అరుదని వారి వల్లనే 95 సంవత్సరాలు బ్రతికారిని తప్పకుండా 100 జరుపుకుంటారని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో నీతి పూడి స్టీవెన్సన్,డాక్టర్ జగన్నాథ రావు,నీతి పూడి జాకబ్ చిత్తరంజన్, జె.అనిల్ మనోహర్, తరాల ఉదయ సాగర్,కొడమంచిలి మధు ప్రకాష్,,బండి శంకర్,టీవీఎస్ థామస్, ఝాన్సీ ,రాణి జూలీ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చక్రపాణి రెడ్డికి ఘన సన్మానం



**శాంతిపురం మేజర్ న్యూస్** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియామకమైన శాంతిపురం మండలానికి చెందిన జంగం చక్రపాణి రెడ్డిని వైసిపి నేతలు, కార్యకర్తలు ఘనంగా సన్మానించి అభినందించారు. శనివారం కుప్పం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుప్పం పార్టీ ఇంచార్జ్, ఎమ్మెల్సీ కె ఆర్ జె భరత్ నూతనంగా పదవి నియామకమైన చక్రపాణి రెడ్డిని అభినందించి సాలువ కప్పి సన్మానించారు. అనంతరం నియోజకవర్గం లోని నాలుగు మండలాలకు చెందిన పలువురు వైసిపి ముఖ్య నేతలు కార్యకర్తలు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చక్ర పాణి రెడ్డిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పార్టీ తనపై ఉంచిన గురుతర బాధ్య తను స్వీకరించి రాష్ట్రంలో పార్టీ అభివృద్ధికి మళ్లీ రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు ఈ సందర్భంగా రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, జిల్లా పెద్దదిక్కు ,మాజీమంత్రి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి, కుప్పం ఇంచార్జ్, ఎమ్మెల్సీ కెఆర్ జె భరత్ లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతిపురం మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి కుప్పం కన్వీనర్ మురుగేష్ గుడిపల్లి కన్వీ నర్ రామకృష్ణ మాజీ డైరెక్టర్ కృష్ణమూర్తి సింగల్ విండో చైర్మన్ మునిరత్నం గౌడ్ మాజీ సర్పంచ్ సోమరామిరెడ్డి సర్పంచ్ మంజునాథ్ సర్పంచ్ భాస్కర్ మాజీ ఏఎంసి డైరెక్టర్ మురుగేష్ నగేష్ నాదముని మనీ మురళీమోహన్ రెడ్డి గజ్జల రమేష్ వైయస్సార్ కార్యకర్తలు పాల్గొన్నారు.